



# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 31-03-2021 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 171 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## కోవిడ్ సమస్యకు పరిష్కారం వ్యాక్సినేషనే

### అర్హులకు 90 రోజుల్లోగా ఇంటి పట్టా ఇవ్వాలి

### ఉపాధిహామీ పథకాన్ని కలెక్టర్లు ఓన్ చేసుకోవాలి

### కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్




అమరావతి: కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉపాధిహామీ పనులు, గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్, 90 రోజుల్లో ఇంటిపట్టా, నాడు -నేడు, స్పందన, చేయూత, అర్బన్ ప్రాంతాల్లో మధ్యతరగతికి లాభాపేక్షలేకుండా సరసమైన ధరలకు ఇంటి స్థలాలు, కరోనా నివారణ తదితర అంశాలపై సీఎం సమీక్ష జరిపారు. ఏప్రిల్, మే నెలల్లో అమలు చేయనున్న స్కీంలు, కార్యక్రమాలపైనా సీఎం సమీక్ష నిర్వహించారు.

**ఆ తర్వాత దృష్టి అంతా వ్యాక్సినేషన్ పైనే..**

కోవిడ్ నివారణపై అధికారులు చర్యలు తీసుకోవాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు. ఎల్లుండి తాను కూడా వ్యాక్సిన్ తీసుకుంటున్నానని తెలిపారు. కోవిడ్ సమస్యకు వ్యాక్సినేషనే పరిష్కారమన్నారు. వ్యాక్సినేషన్‌ను ముమ్మరంగా చేపట్టాలన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కేవలం 6 రోజుల ప్రక్రియే మిలిగి ఉందని.. ఇది కూడా పూర్తయితే ఇక ఎన్నికలు ముగిసినట్టేనన్నారు. ఆ తర్వాత దృష్టి అంతా వ్యాక్సినేషన్ పైనేనని సీఎం జగన్ పేర్కొన్నారు.

ఉపాధిహామీ పనులను రికార్డు స్థాయిలో చేపట్టారని సీఎం వైఎస్ జగన్ అన్నారు. ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. "25.50 కోట్ల పని దినాలను కల్పించారు. రాష్ట్రంలో ఎప్పుడూ ఇలా జరగలేదు. కోవిడ్ సమయంలో కూలీలను ఆదుకున్నారు. దేశంలోనే మూడో స్థానంలో ఉన్నాం. చిన్నరాష్ట్రమైనా మనం మూడో స్థానంలో ఉండడం గర్వకారణం. రూ. 5,818 కోట్లు నేరుగా కూలీలకు ఇవ్వగలిగాం. ఏప్రిల్, మే, జూన్ నెలలో కొన్నిరోజుల వరకూ పనులు ముమ్మరంగా చేసుకునేందుకు అవకాశం ఉన్న సమయం ఇది. ఇదే వేగంతో ఉపాధిహామీ పనులు ముమ్మరంగా జరగాలి. ఉపాధి హామీ పథకాన్ని కలెక్టర్లు ఓన్ చేసుకోవాలి. ప్రతి 4-5 రోజులకు ఒకసారి క్రమం తప్పకుండా రివ్యూ చేయాలి. జాయింట్ కలెక్టర్లు కూడా ఉపాధిహామీ పథకంపై దృష్టిపెట్టాలని" సీఎం జగన్ అన్నారు. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ క్లినిక్కులు తదితరవాటి భవన నిర్మాణాలు వేగంగా జరగాలి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం అవుతుంది కాబట్టి, ఈ భవనాల నిర్మాణంపై పూర్తి దృష్టిపెట్టాలి. గ్రామ సచివాలయాల నిర్మాణంలో నెల్లూరు, అనంతపురం, కర్నూలు జిల్లాల కలెక్టర్లు దృష్టిపెట్టాలి మిగతా జిల్లాలతో పోలిస్తే వెనకబడి ఉన్నాయి బేస్‌మెంట్ లెవల్, గ్రౌండ్ ఫ్లోర్, శ్లాబ్ లెవల్ స్థాయిలో కృష్ణా, నెల్లూరు, తూర్పుగోదావరి జిల్లాలు పెండింగులో పనులు ఉన్నాయి. ఈ జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలి మే నాటికల్లా గ్రామ సచివాలయాల నిర్మాణం పూర్తి కావాలి రైతు భరోసా కేంద్రాల నిర్మాణంలో నెల్లూరు, అనంతపూర్, కృష్ణ జిల్లాలు మెరుగుపడాల్సి ఉంది అలాగే బేస్‌మెంట్ లెవల్, గ్రౌండ్ లెవల్, నెల్లూరు, కృష్ణా, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో పనులు పెండింగులో ఉన్నాయి జులై 8న వైఎస్సార్ పుట్టినరోజు సందర్భంగా ప్రారంభిస్తున్నాం ఖరీఫ్ ప్రారంభం సందర్భంగా ఆర్బీకేల ద్వారా రైతులకు తోడుగా నిలవాల్సిన అవసరం ఉంది.

## 2జీ మిస్సైల్‌తో మహిళలను కించపరిచారు..



ధారాపురం: తమిళనాడులో ప్రధాని మోదీ ఇవాళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ధారాపురంలో జరిగిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. తమిళనాడు మహిళలను డీఎంకే అవమానపరిచినట్లు మోదీ ఆరోపించారు. డీఎంకే కేవలం అబద్దాలను మాత్రమే ప్రచారం చేస్తోందని, తమ పార్టీకి చెందిన కాలంచెల్లిన 2జీ మిస్సైల్‌ను వాళ్లు ఇటీవల ప్రయోగించారని, రాష్ట్ర మహిళలను వాళ్లు టార్గెట్ చేశారని, తమిళనాడు నారీశక్తిపై దాడి జరుగుతోందని మోదీ ఆరోపించారు. ఇటీవల సీఎం పళనిస్వామి తల్లిపై డీఎంకే రాజా అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆ ఉద్దేశంతో రాజాను టార్గెట్ చేస్తూ మోదీ విమర్శలు చేశారు. మాజీ కేంద్ర మంత్రి ఏ రాజా.. 2జీ స్కామ్‌లో ఆరోపణలు ఎదుర్కొన్నారు.

మరికొన్ని రోజుల్లో తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నా యని, ఎన్‌డీకే కూటమి ఇక్కడ ప్రజల ఆశీస్సులు తీసుకుంటోందని, అన్ని రంగాల అభివృద్ధి మా లక్ష్యమని, ఎంజీఆర్-జయలలిత ఆదర్శాలతో అభివృద్ధి సాధిస్తామని మోదీ అన్నారు. కాంగ్రెస్-డీఎంకే కూటమి కుటుంబ రాజకీయాలు చేస్తోందన్నారు. మహిళలపై ఓ సీనియర్ నేత అనుచిత కామెంట్స్ చేసినా.. డీఎంకే పార్టీ ఆ నేతపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని మోదీ అన్నారు. తమిళనాడు ప్రజలు కాంగ్రెస్-డీఎంకే కూటమిని గమనిస్తున్నారని, మహిళలను అవమానిస్తే రాష్ట్ర ప్రజలు అంగీకరించరన్నారు. 1989, మార్చి 25వ తేదీని ఎన్నటికీ మరిచిపోవద్దు అని, తమిళనాడు అసెంబ్లీలో డీఎంకే నేతలు జయమ్మతో ఎలా ప్రవర్తించారో తెలుస్తోందని, మహిళా సాధికారత కోసం డీఎంకే-కాంగ్రెస్ కూటమి పనిచేయదని మోదీ అన్నారు.

### అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను

## త్వరితగతిన పూర్తి చేయాలి

### రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి




విశాఖపట్నం : ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, ఎస్.పి.లతో తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుండి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, గ్రామ సచివాలయం భవనాలు, రైతు భరోసా భవనాలు, డాక్టర్ వై.ఎస్.ఆర్. హెల్త్ క్లినిక్స్ (గ్రామీణ), ఏ.ఎమ్.సి.యు బి.ఎం.సి.యు. లు, ఇంటి స్థలాల పట్టాల పంపిణీ పురోగతి, 90 రోజులలో ఇంటి పట్టా కేటాయింపు హౌసింగ్ ప్రోగ్రాం గ్రౌండింగ్, నాడు-నేడులో పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, స్పందన గ్రీవెన్స్, చేయూత పశు వులు (గేదెలు ఆవులు, గొర్రెలు మేకలు), మిడిల్ ఇన్కమ్ గ్రూప్ లే అవుట్, ఏప్రిల్, మే నెలలో అమలు చేయబోతున్న సంక్షేమ పథకాలు, తదితర అంశాల పై ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్, ఎస్.పి. బి. కృష్ణారావు, జివియంసి కమీషనర్ జి. సృజన, విఎంఆర్డిఎ కమీషనర్ కోటీశ్వరరావు, జిల్లా జాయింట్ కలెక్టర్లు ఎం. వేణుగోపాల్ రెడ్డి, పి. అరుణ్ బాబు, ఆర్. గోవిందరావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## దేశంలో 'తీవ్ర'స్థాయికి కోవిడ్..

### హెచ్చరించిన కేంద్ర ఆరోగ్యశాఖ




దిల్లీ: దేశంలో ఇటీవల అనతికాలంలోనే కొవిడ్ కేసులు ఐదు రెట్లు పెరిగాయని, పరిస్థితి తీవ్రంగానే ఉందని కేంద్ర ఆరోగ్యశాఖ హెచ్చరించింది. ప్రజలంతా కొవిడ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేసింది. మాస్క్‌లు ముక్కు, నోటిపైనే ఉండాలని సూచించింది. ప్రభుత్వాలు కూడా తక్షణ చర్యలు చేపట్టి పరిస్థితి చేజారకుండా చూసుకోవాలని సూచించింది. దేశంలో వైరస్ ఉద్ధృతిపై ఆరోగ్యశాఖ అధికారులు నేడు మీడియాతో మాట్లాడారు.

"గతేడాది జులై నుంచి కొవిడ్ కేసులు విపరీతంగా పెరిగాయి. సెప్టెంబరులో వైరస్ మరింత తీవ్రమైంది. ఆ తర్వాత నుంచి కొవిడ్ కాస్త తగ్గుముఖం పట్టినట్లు కన్పించింది. అయితే ఈ ఏడాది ఫిబ్రవరి మధ్య నుంచి కేసులు మళ్లీ పెరిగాయి. ఇప్పుడు కొన్ని జిల్లాల్లో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. దానివల్ల యావత్ దేశం ప్రమాదంలో పడుతోంది. వైరస్ వ్యాప్తిని కట్టడి చేసి ప్రజల ప్రాణాలు కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం" అని నీతి ఆయోగ్(ఆరోగ్యం) సభ్యుడు డాక్టర్ వీకే పాల్ తెలిపారు. అయితే ప్రజలు కూడా కొవిడ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వైరస్ ప్రభావం

తరువాయి 2లో..

## రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు బైపాస్ సర్జరీ విజయవంతం



ఢిల్లీ : భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు బైపాస్ సర్జరీ విజయవంతమైంది. ఈ విషయాన్ని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. ఢిల్లీ ఎయిమ్స్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్‌కు బైపాస్ సర్జరీ జరిగినట్లు తెలిపారు. ఎయిమ్స్ డైరెక్టర్‌తో మాట్లాడి రాష్ట్రపతి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నట్లు వెల్లడించారు. ఆపరేషన్ విజయవంతంపై వైద్యులకు అభినందనలు తెలిపారు. రాష్ట్రపతి ఆరోగ్యం కోసం, ఆయన త్వరగా కోలుకోవాలని

తరువాయి 2లో..




## 20వ వార్డులో కమిషనర్ ఆకస్మిక తనిఖీ



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ, మూడవ జోన్ పరిధిలో గల 20వ వార్డు నందు జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. వార్డు శానిటరీ కార్యదర్శుల హాజరు, వారి పరిధిలో గల ప్రాంతాలలో పారిశుధ్య పనులు చేపట్టడానికి తయారుచేసిన యాక్షన్ ప్లాన్ అడిగి తెలుసుకున్నారు. పెద్ద వాల్తేరు జంక్షన్, చిన్మయి మార్గం ప్రాంతాలలో పర్యటించి పారిశుధ్య పనుల తీరుతెన్నులను పరిశీలించారు. చెత్తను వేరు చేసి గృహాల నుండి తీసుకుంటున్నదీ లేనిదీ ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

గృహాల వద్ద హెూమ్ కంపోస్టును తయారు చేయడాన్ని స్వయంగా పరిశీలించారు. వార్డులో గల ఇండ్లకు భూగర్భ డ్రైనేజి వ్యవస్థ గురుంచి ఇంజినీరింగు అధికారులను అడిగితెలుసుకొని, లేని ఇండ్లకు త్వరితగతిన, భూగర్భ డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఇంజినీరింగు అధికారులను

తరువాయి 2లో..

# మధ్య తరగతి వారికి గృహాలు కల్పించుటకు చర్యలు

శ్రీకాకుళం : నగరాలు, పట్టణాల్లో మధ్య తరగతి వారికి గృహాలు కల్పించుటకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారు. జిల్లా కేంద్రాల్లో అందుకు తగిన స్థలాలను గుర్తించాలని అన్నారు. లే అవుట్లలో భూగర్భ డ్రైనేజీ, కేబుల్, ఎంఫి థియేటర్ తదితర పూర్తి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డిమాండ్ సర్వే ను మునిసిపల్ కమీషనర్లు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. ఎం.ఐ.జి - 1 - 150 చదరపు గజాలు, ఎం.ఐ.జి - 2 - 200 చదరపు గజాలు, ఎం.ఐ.జి - 3 - 240 చదరపు గజాలుగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. మధ్య తరగతి వర్గాల కొనుగోలు శక్తి మేరకు మంజూరు చేయుటకు నిర్ణయించడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో ఉపాధి హామీలో 25.50 కోట్ల పని దినాలు కల్పించడం జరిగిందని సి.యం అన్నారు. జాతీయ స్థాయిలో 3వ స్థానంలో నిలిచామని చెప్పారు. జిల్లా కలెక్టర్లు ప్రసంసాపూర్వక పనితీరు కనబరిచారని ఆయన పేర్కొన్నారు. రూ.5,818 కోట్లు వేతనాలుగా చెల్లించడం జరిగిందని అన్నారు. ఉపాధి హామీ మెటీరియల్ కాంపోనెంట్ క్రింద గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ లు తదితర భవనాల నిర్మాణం చేపట్టాలని ఆయన సూచించారు. మే 31 నాటికి పనులు పూర్తి కావాలని ఆయన ఆదేశించారు. జూలై 8 నాటికి ఆర్.బి.కెలు అందుబాటులో ఉండాలని అన్నారు. కోవిడ్ వంటి మహమ్మారిని ఎదుర్కొనుటకు వై.యస్.ఆర్ హెల్త్ క్లినిక్ లు అవసరమని, ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. శ్రీకాకుళం జిల్లాలో హెల్త్ క్లినిక్ ల నిర్మాణం వేగవంతం కావాలని ఆయన పేర్కొన్నారు. ఆగస్టు 31 నాటికి బి.ఎం.సి.యులు పూర్తి చేయాలన్నారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఒక ఆహార శుద్ధి యూనిట్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని సియం తెలిపారు. ఇళ్ల పట్టాలు, టిడ్కో ఇళ్ల పంపిణీని వెంటనే పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఇళ్ళ పట్టాలకు వచ్చిన దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హత ఉన్న వారికి మంజూరు చేయాలని ఆయన ఆదేశించారు.




నాడు - నేడు క్రింద చేపట్టిన అన్ని పనులు ఎప్రిల్ 15 నాటికి పూర్తి కావాలని ఆయన ఆదేశించారు. తర్డ్ పార్టీతో పనులను విచారణ చేయించాలని సిఎం పేర్కొన్నారు. నెలాఖరు నాటికి రెండవ దశ నాడు - నేడు పనులు ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. నాడు - నేడు పాఠశాలల నిర్వహణపై దృష్టి సారించాలని ఆయన సూచించారు.

అంగన్వాడీ కేంద్రాల (వై.యస్.ఆర్ ప్రీ ప్రైమరి స్కూల్స్)కు నాడు - నేడు పనులు ఈ ఏడాది ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. స్పందన ఫిర్యాదులు త్వరగా పరిష్కారించాలి, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. అడ్వాన్సుడ్ సాఫ్ట్ వేర్ టెక్నాలజీతో వెబ్ సైట్ ఆధునీకరణ చేశామని ఆయన చెప్పారు. అర్జీదారు పోర్టల్ లో అర్జీ పరిస్థితిని పరిశీలించుకునే అవకాశం కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. వై.యస్.ఆర్ చేయూత యూనిట్లు ఏప్రిల్ 15 నాటికి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గొర్రెలు, మేకల యూనిట్ల ఏర్పాటులో శ్రీకాకుళం, విజయనగరం, గుంటూరు తదితర జిల్లాలు చర్యలు వేగవంతం చేయాలని ఆయన అన్నారు. ఏప్రిల్ లో వాలంటీర్లకు సన్మానం, విద్యా దీవెన, రైతులకు సున్నా వడ్డీ, మహిళా సంఘాలకు సున్నావడ్డి, వసతి దీవెన తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.



కోవిడ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని సిఎం అన్నారు. కోవిడ్ వాక్సిన్ వేసుకోవడం ద్వారా కరోనా సమస్య నుండి పరిష్కారం లభించగలదని చెప్పారు. వాక్సినేషన్ ను విస్తృతంగా చేపట్టాలని ఆయన సూచించారు. వాలంటీర్లు, ఏ.ఎన్.ఎం, గ్రామ సచివాలయాల సిబ్బంది తదితరుల సేవలను వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జె నివాస్, ఎస్పీ అమిత్ బర్దార్, జాయింట్ కలెక్టర్లు సుమిత్ కుమార్, డా.కె.శ్రీనివాసులు, ఆర్.శ్రీరాములు నాయుడు, ఆర్.డబ్ల్యు.ఎస్ ఎస్ఇ టి.శ్రీనివాసరావు, పీఆర్ ఎస్ఇ భాస్కరరావు, వ్యవసాయ శాఖ జెడి కె.శ్రీధర్, పశు సంవర్ధక శాఖ జెడి డా.ఏ.ఈశ్వర రావు, గృహ నిర్మాణ సంస్థ పిడి టి.వేణుగోపాల్, డిఆర్డీఏ పిడి బి.శాంతి శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలోని వలిసెల పంటను ఆధునిక పద్ధతులు




పాడేరు : ఏజెన్సీలోని వలిసెల పంటను ఆధునిక పద్ధతుల ద్వారా సాగు చేయడం వలన దిగుబడి పెరిగి గిరిజనుల ఆర్థిక అభివృద్ధి సాధించడమే కాక ఆయా ప్రాంతాలలో వలసెల పంట పర్యాటకులకు ఎంతో ఆకర్షణీయంగా ఉంటుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి డా. వెంకటేశ్వర్ సలిజాముల తెలియజేశారు. మంగళవారం స్థానిక పి ఎమ్ఆర్సి భవనంలో వలిసెలు పండించే రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం సంజీవని స్వచ్ఛంద సంస్థ మరియు జాతీయ నూనె గింజల పరిశోధన సంస్థ సంయుక్తంగా ట్రైబల్ సబ్ ప్లాన్ పథకం లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు మండలాలకు చెందిన వలసెల సాగు రైతులతో వలిసెలు పండించి అధిక దిగుబడి సాధించడం పై మాట్లాడుతూ ఈ పంట అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలలో పూలు పూసి యాత్రికులను బాగా ఆకర్షిస్తుందని వారు ఫోటోలు దిగినప్పుడు వారి వద్ద నుండి డబ్బులు కూడా వసూలు చేయవచ్చని ఆయన అన్నారు. ఈ పంట గత కొన్ని సంవత్సరాల నుండి బాగా దిగుబడి తగ్గిందని గిరిజన రైతులు ఈ పంట పై దృష్టి సారించాలని ఆయన అన్నారు. అనంతరం పి ఓ అభ్యుదయ రైతు టి. లక్ష్మయ్యకు దుస్సాలవతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పిఎఒ భాస్కరరావు, వాసన్ స్వచ్ఛంద సంస్థ అధికారి రాకేష్ ,సంజీవని స్వచ్ఛంద సంస్థ అధికారి పి.దేముళ్ళు,కె.వి.కె శాస్త్రవేత్త ఉమామహేశ్వరరావు, చింతపల్లి శాస్త్రవేత్త డాక్టర్ సందీప్ నాయక్ పాడేరు,పెదబయలు , హుకుంపేట మరియు ముంచింగ్పుట్ మండలాలకి చెందిన 100మంది రైతులు పాల్గొన్నారు.

అనంతరం టార్పాన్లు ,విత్తనాలు రైతులకు ప్రాజెక్టు అధికారి పంపిణీ చేసారు.



*వి మాడుగుల వాసి నీలి వరహాలమ్మ మల్కాపురం ఎ.కె.సి. కాలనీ వాసి బడిగింటి రవితేజ లకు మెరుగైన వైద్యం అందించాలని సాయి పూజా ఫౌండేషన్ ఛైర్మన్, 31వ వార్డ్ కార్పొరేటర్ వాన పల్లి రవికుమార్ ఆసుపత్రి వైద్యులను కోరారు. రవితేజకు ప్రేగు కు ఆపరేషన్ చేశారు. ఆసుపత్రి లో వైద్యులు సమ్మె చేస్తున్న అత్యవసర పరిస్థితుల్లో ఇతనికి వైద్యం అందించారు. వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నీలి వరహాలమ్మకు మెదడుకు సంబంధించిన వైద్యం అందింస్తున్న ఆసుపత్రి వర్గాలకు కృతజ్ఞతలు తెలిపారు..*


# నేడు శ్రీకాకుళంలో జాబ్ మేళా

**- జిల్లా ఉపాధికల్పన అధికారి జి.శ్రీనివాసరావు**

శ్రీకాకుళం : శ్రీకాకుళం పట్టణంలోని జిల్లా ఉపాధికల్పన అధికారి వారి కార్యాలయం వద్ద బుధవారం ఉదయం 11.00గం.లకు జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి జి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన జారీచేసారు. మోహన్ స్పింటెక్స్ ఇండియా లిమిటెడ్, మల్లవల్లి, కృష్ణా జిల్లాలో ట్రైనీ ఆపరేటర్ పోస్టుల రిక్రూట్ మెంట్ కొరకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. జాబ్ మేళా నందు అర్హత పొందిన వారికి 6 మాసాల శిక్షణ ఇవ్వబడుతుందని, శిక్షణ కాలంలో నెలకు రూ.9,000/-లు మరియు వసతి, సబ్సిడరీ ఫుడ్ అందజేయబడుతుందన్నారు. శిక్షణ అనంతరం వారి ఫెర్ఫార్మెన్స్ ఆధారంగా జీతం పెంపుదల ఉంటుందని తెలిపారు. ట్రైనీ ఆపరేటర్లరో టెక్నికల్,నాన్ టెక్నికల్ విభాగాలు ఉన్నాయన్నారు. టెక్నికల్ విభాగానికి ఐ.టి.ఐ డిప్లొమా పూర్తిచేసి, 18-30 సం.ల వయస్సు లోపు గల యువతీ యువకులు అర్హులని చెప్పారు. అలాగే నాన్ టెక్నికల్ విభాగానికి 7వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అర్హులేనని చెప్పారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు తేది 31.03.2021న ఉదయం 11.00గం.లకు బలగ వద్ద గల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రోడ్డు దరిలోని జిల్లా ఉపాధి కార్యాలయం వద్దకు హాజరుకావాలని చెప్పారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమతో పాటు బయోడేటా, సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు, 4 పాస్ ఫొటోలు తీసుకురావాలని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

మండుటెండలో బాటసారుల దాహార్తిని తీరుస్తున్న

# వివేకానంద సంస్థ



విశాఖపట్నం : ప్రముఖ సంఘ సేవకులు.. మణికుమార్ ఆర్థిక సహాయంతో ఆయన చేతుల మీదుగా బాటసారులకు రాగిజావ, మజ్జిగను పంపిణీ చేశారు. వివేకానంద సంస్థ.. నిర్విరామంగా, నిరంతరాయంగా సేవా కార్యక్రమాలు చేపడుతూ పేదలకు అండగా నిలుస్తోందని మణికుమార్ అభినందించారు. ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతుండడంతో ప్రచండ భానుడి భగభగల నుంచి బాటసారులు కాస్త ఉపశమనం పొందడం కోసం రాగిజావ, మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని కొనియాడారు.

ఆటో డ్రైవర్లకు, బస్సు డ్రైవర్లకు, కార్మికులకు బాటసారులకు యువి ద్వారా శుభ్రపరిచిన తాగునీరును..బాటిల్స్ లో ఇవ్వడం జరుగుతుందని సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు తెలియజేశారు.

మొదటి పేజీ తరువాయి

## దేశంలో 'తీవ్ర'స్థాయికి కొవిడ్..

ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో ఆర్‌టీ-పీసీఆర్ పరీక్షలు పెంచాలి, కాంటాక్ట్ ట్రేసింగ్ చేపట్టి వైరస్ సోకిన వారిని ఐసోలేషన్‌లో ఉంచాలని పేర్కొంది.

**10 జిల్లాల్లో అత్యధిక యాక్టివ్‌కేసులు**

కరోనా కేసులు మళ్లీ పెరుగుతుండటంతో దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య మళ్లీ 5లక్షలు దాటింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 5,40,720 యాక్టివ్ కేసులుండగా.. క్రియాశీల రేటు 4.47శాతానికి పెరిగింది. దేశవ్యాప్తంగా 10 జిల్లాలో అత్యధిక యాక్టివ్ కేసులున్నాయి. ఇందులో ఎనిమిది జిల్లాలు ఒక్క మహారాష్ట్రవే కావడం గమనార్హం. 59వేల పైచిలుకు క్రియాశీల కేసులతో పుణె అగ్రస్థానంలో ఉండగా.. ముంబయి, నాగ్‌పూర్, ఠాణె, నాసిక్, ఔరంగాబాద్, బెంగళూరు అర్బన్, నాందేడ్, దిల్లీ, అహ్మద్‌నగర్‌లో అత్యధిక యాక్టివ్ కేసులున్నాయి.

**పంజాబ్ ప్రభుత్వం అలసత్వం**

పంజాబ్‌లో కేసులు పెరగడానికి అక్కడి ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణే కారణమని కేంద్ర ఆరోగ్యశాఖ తెలిపింది. అక్కడ ప్రజలకు కొవిడ్ పరీక్షలు చేయడం లేదని, వైరస్ సోకిన వారిని ఐసోలేషన్‌లో ఉంచడంలోనూ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించింది. "ఫిబ్రవరిలో పంజాబ్‌లో సగటు రోజువారీ కేసులు 240గా ఉండేవి. ఇప్పుడు రోజుకు 2,700 కేసులు వస్తున్నాయి. అక్కడి ప్రభుత్వం సరిగ్గా కాంటాక్ట్ ట్రేసింగ్ చేయకపోవడం వల్లే కేసులు పెరిగాయి"అని ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేశ్ భూషణ్ అన్నారు.

**ఏప్రిల్ 1 నుంచి వారికి టీకాలు..**

ఏప్రిల్ ఒకటో తేది నుంచి 45ఏళ్లు పైబడిన వారందరూ టీకాలు వేసుకునేందుకు అర్హులేనని రాజేశ్ భూషణ్ వెల్లడించారు. వ్యాక్సిన్ కోసం కొవిన్ యాప్‌లో ముందస్తు నమోదు చేయించుకోవాలని సూచించారు. లేదంటే ప్రతి రోజూ మధ్యాహ్నం 3 గంటల తర్వాత నేరుగా వ్యాక్సిన్ కేంద్రాలకు వెళ్లి అక్కడే రిజిస్ట్రేషన్ చేసుకుని కూడా టీకా పొందొచ్చని తెలిపారు. టీకా కేంద్రానికి వెళ్లేప్పుడు ఆధార్‌కార్డు/ఓటర్ ఐడీతో పాటు బ్యాంక్ పాస్‌బుక్, పాస్ట్‌పోర్టు లేదా రేషన్ కార్డు కూడా తీసుకెళ్లాలని చెప్పారు.

## రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు బైపాస్ సర్జరీ విజయవంతం


ఆకాంక్షిస్తూ ప్రార్థిద్దామని రాజ్‌నాథ్ సింగ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఛాతిలో నొప్పి కారణంగా అస్వస్థతకు గురైన రాష్ట్రపతిని సిబ్బంది వెంటనే ఢిల్లీలోని ఆర్మీ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ పలు వైద్య పరీక్షల అనంతరం ఢిల్లీ ఎయిమ్స్‌కు తరలించారు.

## 20వ వార్డులో కమిషనర్ ఆకస్మిక తనిఖీ

ఆదేశించారు. రోడ్లు

ప్రక్కన పడివేసిన డెబ్రిస్ ను ఎప్పటికప్పుడు ఎత్తి పారవేయాలని సంబంధిత యజమానులనుండి జరిమానా వసూలు చేయాలని ఆదేశించారు.

ఈ పర్యటనలో మూడవ జోనల్ కమిషనర్ శ్రీనివాసరావు, ఎ.సి.పి., ఎ.ఎం.ఓ.హెచ్., కార్య నిర్వాహక ఇంజినీరు(మెకానికల్) చిరంజీవి, శానిటరీ సూపెర్వైజర్, శానిటరీ ఇన్ స్పెక్టర్, వార్డు సచివాలయాల కార్యదర్శుజి లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



*గ్రేటర్ విశాఖప్నం లో మంగళవారం 38 వార్డు కార్పోరేటర్ గోడి విజయలక్ష్మి కి విశ్వబ్రాహ్మణ కమిటీ లో గణసన్మానం జరిగింది ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు గోడి నరసింహచారి.నగర స్వర్ణకార సంఘం నాయకులు విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు. జిల్లా స్వర్ణకార సంఘం నాయకులు స్వర్ణకార యువత. గాయత్రి విశ్వకర్మ యువజన సేవా సంఘం. బ్రహ్మంగారి పూజ కమిటీ.*

# కరోనా వ్యాక్సిన్ వేయించుకున్న చోడిపల్లి

అచ్యుతాపురం : వైఎస్ ఆర్ టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి , మాజీ ఉపసర్పంచ్ చోడిపల్లి అప్పారావు స్థానిక పిహెచ్ సి లో మంగళవారం కరోనా వ్యాక్సిన్ వేయించుకున్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కట్టడికి ప్రతి ఒక్కరు వ్యాక్సిన్ వేసుకోవాలన్నారు

# పూడిమడకలో అభివృద్ధి పనులు



అచ్యుతాపురం : ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు (కన్నబాబురాజు) సహకారం తో పూడిమడక పంచాయతీ ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ చేపల సుహాసిని వెంకటరమణ అన్నారు . పూడిమడక శివారు కడపాలెంలో అభివృద్ధి పనులలో బాగంగా సీసీ నిర్మాణానికి మంగళవారం సర్పంచ్ భూమిపూజ చేసి ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంగిరి లక్ష్మీరవి , నాయకులు అర్దాల రాము , మేరుగు నరసయ్య , మేరుగు అచ్చియ్య , ధనరాజు , వాసుపల్లి ఆర్యన్ రాజ్ తదితరులు ఉన్నా రు .

# దివిస్ సంస్థ విద్యార్థులకు పౌష్టిక హారం అందజేత




భీమునిపట్నం : భీమిలి మండలం చిప్పాడ లో ఉన్న దివిస్ సంస్థ సామాజిక బాధ్యత కార్యక్రమం లో బాగంగా భీమిలి మండలం మరియు బోగాపురం మండలంలో ప్రభుత్వ పాటశాల 104 స్కూ ల్ లలో 9268 మంది విద్యార్థులకు దివిస్ సంస్థ ఆర్థిక సాయంతో పౌష్టిక హారం హర్లిక్స్ అందజేశారు. సుమారు పదమూడు లక్షల తొబ్బయి వేల రెండు వందల రూపాయలు విలువైన రెండు లక్షల డెబ్బయి ఏనిమిది వేల నల బై హర్లిక్స్ ప్యాకెట్ల ను ఆయా పాటశాల ల ప్రదానోపాద్యా యులకు అంద జేశారు. చిప్పాడ ఎం పి స్కూల్ ల లో ది విస్ జి ఎం వై ఎస్ కోటేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థుల శారీరక మానసిక ఎదుగుద లకు పోషకాహారం ఎంతో ఉపయోగ పడుతుందనీ అన్నారు.ఈ కార్యక్రమం లో చిప్పాడ గ్రామ సర్పంచ్ వెంపాడ రమా వతి మాట్లాడుతూ ది వి స్ సంస్థ ఉన్నత విద్య కు అన్ని విధాల ప్రోత్సా హం అందించి నందుకు అభినందలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీచర్ లు వి సూరిబాబు, దివిస్ ప్రతినిదులు డి సురేష్ కుమార్,మహేంద్ర ,పి శేఖర్ బాబు తదతరులు పాల్గొన్నారు.

# విశాఖ లో జర్నలిస్టులకు కోవిడ్ వ్యాక్సిన్

**- ప్రభుత్వ కంటి ఆసుపత్రిలో ఏర్పాట్లు - తొలివిడతగా 45 ఏళ్ళు నిండిన వారికి ప్రాధాన్యత**

**- వైజాగ్ జర్నలిస్ట్ ల ఫోరమ్ వినతిపై స్పందించిన కలెక్టర్ వినయ్ చంద్**

విశాఖపట్నం : విశాఖ జిల్లాలో జర్నలిస్టులందరికీ కోవిడ్ వాక్సిన్ అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ వి..వినయ్ చంద్ స్పష్టం చేసారు.., మంగళవారం వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు ఈ మేరకు జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ ను కలిసి వాక్సిన్ కు సంబంధించి విపులంగా చర్చించారు,,, ఇప్పటి వరకు ఆయా రంగాల వారికి వాక్సిన్ వేయడం పూర్తి చేస్తున్నా..జర్నలిస్టులకు సంబంధించి అటువంటి ప్రక్రియ ప్రారంభం కాలేదని కలెక్టర్ దృష్టికి శ్రీనుబాబు తీసుకెళ్లారు..కోవిడ్ సమయంలో జర్నలిస్ట్ లు ఎదురుకొన్న సమస్యలు వినయ్ చంద్ కి వివరించారు. దీంతో కలెక్టర్ వినయ్ చంద్ సానుకూలంగా స్పందించారు... రెండు రోజుల్లోగా జర్నలిస్టులకు వ్యాక్సిన్ వేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అక్కడే ఉన్న .. జాయింట్ కలెక్టర్..2 అరుణ్ బాబు ను ఆదేశించారు.. ప్రభుత్వ కంటి ఆసుపత్రి లో ఇందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు చెయ్యాలి అని కలెక్టర్ జేసీ అరుణ్ బాబుకు సూచించారు. అయితే తొలివిడతగా 45 ఏళ్లు



నిండిన జర్నలిస్ట్ లకు మాత్రమే వాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని.. మిగిలిన వారికి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు తరువాత వాక్సిన్ ఏర్పాట్లు చేస్తామని కలక్టర్ స్పష్టత ఇచ్చారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈమేరకు అర్ డీడీ మణిరామ్ ఆధ్వర్యంలో పౌర సంభందాల శాఖ అధికారులు జర్నలిస్ట్ ల వాక్సిన్ కు .సంబంధించిన వివరాలు స్వీకరించి కార్యక్రమం ప్రారంభించినున్నారు. దీనితో వైజాగ్ జర్నలిస్టు ల ఫోరం వినతి పైన సానుకూలంగా స్పందించిన కలెక్టర్ వినయ్ చంద్ కు ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు కార్యదర్శి ఎస్ దుర్గారావు..ఉపాధ్యక్షులు అర్ నాగరాజు పట్నాయక్ టి..నానాజీ జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్ పొట్నూరు మూర్తి ఇతర కార్యవర్గ సభ్యులు కల క్ట ర్ వినయ్ చంద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..

## ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత



ములగాడ: జీవీఎంసీ 59వ వార్డు గాజువాక డిపో నందు పండూరి సత్యవతికి రూ. 2, లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు అయ్యింది. గోపాలపట్నం పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదగా ఆమెకు చెక్కు అందచేశారు. ఈ కార్యక్రమంలో ములగాడ వి ఆర్ ఓ సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా సంతకాలు సేకరణ




గాజువాక: విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదం తో గాజువాక కూడలి లో యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 7 గంటల నుండి మార్చి 31 జరిగే కలక్టరేట్ ముట్టడి విజయవంతం చేయాలని నినాదాలు చేశారు. అంతేకాకుండా కాలేజీ విద్యార్థుల సంతకాల సేకరణ తో పాటు విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు బ్యాడ్జి పంపిణీ చేయటం జరిగింది. విశాఖ ఉక్కు పై చూపిస్తున్న వివక్ష పై ప్రజల్లో ఉన్న ఆవేదన ని విద్యార్థులు నినాదాలు చేస్తూ బ్యాడ్జి పెట్టుకుని పోరాటం లో పాల్గొన్నారు .సుమారు 500 విద్యార్థుల సంతకాల సేకరణ జరిగింది. మరో వారం రోజులు పాటు గాజువాక కూడలి లో సంతకాల సేకరణ జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. కార్యక్రమంలో సాయి, హరిసాహు,జి.నాగరాజు, సుధీర్,రవి, రామరాజు, సతీష్,అరుణ్, వెంకటరాజు,మురళి, తాతారావు,సింహాద్రి , యువత, తదితరులు పాల్గొన్నారు.

## అచ్యుతాపురం వారపు సంత వేలంపాట



అచ్యుతాపురం : మండల కేంద్రమైన అచ్యుతాపురంలో పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ , సర్పంచ్ కూండ్రపు విమలకుమారి వెంకునాయుడు సమక్షంలో మంగళవారం పంచాయితీ కార్యాలయంలో సంత వేలంపాటను నిర్వహించారు . ప్రతి శుక్రవారం నిర్వహించే వారపు సంత వేలంపాటకు అదిక సంఖ్యలో వేలంపాటదారులు పాల్గొన్నారు . ఈ వేలంపాటలో గల్లా కన్నాజీ రూ.10 లక్షల 23 వేలుకు సంత వేలంపాట దక్కించుకున్నారు . ఈ కార్యక్రమంలో కార్యదర్శి అమ్మాజీ , పెద్దలు తదితరులు పాల్గొన్నారు .

## ఎస్సీ కార్పొరేషన్ నిధులు లబ్ధిదారులకు చేకూర్చాలి



విశాఖపట్నం : విశాఖ పార్లమెంటు జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఎస్సీ కార్పొరేషన్ నిధులు లబ్ధిదారులకు చేకూర్చాలని ఎస్సీ రైతులకు కనీసం మూడు ఎకరాలు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి ఎన్ ఎస్ ఎఫ్ డి సి నుంచి వచ్చినటువంటి నిధులు ఎస్సీలకు వెహికల్ లోన్స్ మంజూరు చేసి వెహికల్స్ ఇప్పించి వారి యొక్క జీవనోపాధికి తోడ్పడాలని బిజెపి ఎస్సీ మోర్చా డిమాండ్ చేయడం జరిగినది. ప్రభుత్వం ఏర్పడిన దగ్గర్నుంచి ఈనాటి వరకు ఎస్సీ కార్పొరేషన్ నిధులు లబ్ధిదారులకు ఇవ్వలేదని పైగా ఇతర పథకాలకు ఈ డబ్బును ఉపయోగిస్తున్నారని ఆందోళన వ్యక్త పరిచారు. ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కోడూరి సంజీవరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎస్సీ మోర్చ సీనియర్ నాయకులు కె ఎన్ పి చక్రవర్తి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ దిలీప్ వర్మ, ప్రకాష్, విజయలక్ష్మి, ఉప్పాడ అప్పారావు, ఆల్బర్ట్, మాధవి లత తదితరులు పాల్గొని కలెక్టర్ కార్యాలయం వద్ద వంద మందికి పైగా ఎస్ సి మోర్చా కార్యకర్తలు ధర్నా నిర్వహించి విశాఖ జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ గారిని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఆడారి అర్జున అప్పారావుకు ఏ యు డాక్టరేట్ ప్రధానం




చోడవరం: - స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న ఆడారి అర్జున్ అప్పారావు ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టరేట్ను ప్రకటించింది. రైవాడ, తాండవ, గోస్తని రిజర్వాయర్లలో పెరుగుతున్న సీలిఏట్ జీవులు, వాటి ప్రభావాల గురించి ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ బి. వి. సందీప్ ఆధ్వర్యంలో చేసిన పరిశోధనలకు గుర్తింపు అర్జున్ అప్పారావు డాక్టరేట్ ప్రకటించబడింది. స్వదేశీ మరియు విదేశీ ఆవులలో థైలేరియా సిస్ వ్యాధి గురించి అర్జున్ అప్పారావు గతంలో చేసిన పరిశోధనకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎంఫిల్ డిగ్రీని ప్రకటించగా తాజాగా పి హెచ్ డి అవార్డును ప్రకటించింది ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఉత్తర్వులు జారీ చేసి అవార్డును ప్రధానం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్, అధ్యాపకులు ఎన్ వి రామకృష్ణ, సి వి వి శాస్త్రి, సూర్యనారాయణ, పద్మ, సూరిబాబు, అప్పారావు, రాజు తదితరులు మంగళవారం అభినందనలు తెలిపారు.

## 64వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవింద్ సత్కారం



గాజువాక: జి.వి.యం సి ఎన్నికలలో 64వ వార్డు బీ.జే.పి బలపరిచిన జనసేన అభ్యర్ధి దల్లి.గోవింద్ 2547 ఓట్ల బారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా , బీ.జే.పి గాజువాక నియోజకవర్గ కోఆర్డినేటర్ డా.కరణంరెడ్డి. నరసింగరావును పాతకర్నవానిపాలెం ఆయన క్యాంపు కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలవడానికి వచ్చిన కార్పొరేటర్ దల్లి గోవిందు ను సాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. వార్డులోని ప్రజా సమస్యలను పరిష్కరించి, కేంద్ర సంక్షేమ పతకాలను ప్రజలకు అందేటట్లు చేసి వార్డు ప్రజల రుణం తీర్చుకుంటానని , అందుకు బీజేపి తరపున తమ వంతు సహాయసహకారాలు అందజేయాలని కే.ఎన్.ఆర్ తో కార్పొరేటర్ దల్లి గోవిందు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన విశాఖ పార్లమెంటరీ అధికార ప్రతినిధి ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక సేవకురాలు ఆదిలక్ష్మి ఇకలేరు



పి. ఆదిలక్ష్మి ఫోటో

విశాఖపట్నం : మహా నగర విశాఖ ప్రకాశరావు పేట ఎస్బిఐ కాలనీ లో నివసిస్తున్న ఆధ్యాత్మిక సేవకురాలు కంచర వీధి ఎంబర్ మన్నార్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ చైర్మన్ శ్రీ గీతా ప్రచార సమితి సభ్యురాలు శ్రీ గీతా సేవా ట్రస్ట్ సభ్యులు పి ఆదిలక్ష్మి ఈరోజు ఉదయం 6 గంటల 30 నిమిషాలకు స్వగృహంలోనే గుండెపోటుతో మరణించారు వీరికి 62 సంవత్సరాలు వీరి భర్త విశాఖ జిల్లా కోర్టులో ప్రముఖ న్యాయవాదిగా శ్రీ గీతా ప్రచార సమితికి ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు ( వీరికి సంతానం లేదు ) మహానగర విశాఖలో గత 25 సంవత్సరాలకు పైగా ఆధ్యాత్మిక సేవలందించిన వీరు నగరంలో దేవాదాయ శాఖ మరియు నగరానికి చెందిన ప్రాముఖ్యత కలిగిన ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థలు లోకకళ్యాణార్థం నిర్వహించిన పలు ఆధ్యాత్మిక ఉత్సవాలలో పాల్గొని విశేషమైన ఆధ్యాత్మిక సేవలందించడమే కాకుండా కీలక పాత్ర పోషించారు అంతేగాక భగవద్గీత శ్లోకాలు నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్న మహిళలకు భగవద్గీత శ్లోకాల పై మరియు శ్రీ లలితా సహస్రనామం పై శ్రీ విష్ణు సహస్రనామం పై ఎంతో మందికి శిక్షణ ఇచ్చారు వీరి అకాల మృతికి నగరంలో గల పలు ఆధ్యాత్మిక సంస్థలకు చెందిన ఆధ్యాత్మిక రంగ ప్రముఖులు వారి స్వగృహానికి విచ్చేసి వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఆదిలక్ష్మి మృతి ఆధ్యాత్మిక రంగానికి తీరని లోటు అని అన్నారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు 31వ తేదీ ఉదయం 9 గంటలకు స్వగృహం నుండి బయలుదేరి కాన్వెంట్ జంక్షన్ వద్దగల స్మశాన వాటికలో హిందూ సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహిస్తామని వారి భర్త పి జగన్ మోహన్ రావు తెలిపారు .

## అశ్వస్థకు గురై యువకుడి మృతి





కంచరపాలెం : విశాఖ రైల్వే స్టేషన్ ఫ్లాట్ ఫామ్ 3 వద్ద ఒక యువకుడు అశ్వస్థకు గురై మృతి చెందాడు. ఘటనకు సంబందించి రైల్వే ఎస్ .ఐ కామేశ్వరావు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. ఉత్తర నియోజక వర్గం పరిధి అక్కయపాలెం ఎన్జీవోస్ కోలనీలో నివాసముంటున్న పంపాన సూర్య తేజ ( 24 ) విజయవాడ అమరవాతి లో అగ్రికల్చర్ శాఖ లో ఎ.ఎస్ .ఓ గా విదులు నిర్వహిస్తున్నాడు.

ఈ క్రమంలో శనివారం విశాఖ వచ్చిన సూర్య తేజ సోమవారం రాత్రి విజయవాడ కు వెళ్లేందుకు ప్లాట్ ఫామ్ నంబర్ 3 లో ఉన్న కోణార్క్ ట్రైన్ ఎక్కాడు అసమయంలో ఛాతీ నొప్పి రావడంతో బయటకి వచ్చిన సూర్య తేజ ఒక్క సారిగా కుప్పకూలిపోయాయడు. విశయం తెలుసుకున్న రైల్వే పోలీసు లు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితి సమిక్షించారు. మృతదేహన్ని పోస్టు మార్టం నిమిత్తం కేజి .హెచ్ కు తరలించి మృతుని వద్ద నున్న ఆధార్ కార్డు చిరునామాతో అతడి కుటుంబికులకు సమచారమందించారు.

## బుచ్చయ్య పేటలో ఘనంగా పైడిమాంబ అమ్మవారి పండుగ



చోడవరం: - మండలంలోని దుడ్డుపాలెం శివారు బుచ్చి పేట గ్రామంలో పైడిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. పండుగ సందర్భంగా గ్రామంలోని మహిళలంతా ఊరేగింపుగా వెళ్లి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. స్థానిక యువకులు భక్తులకు ప్రసాదం మజ్జిగ పంపిణీ చేపట్టారు. అలాగే ఉత్సవం సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, మధ్యాహ్నం గుర్రం పరుగు పోటీలను నిర్వహించి విజేతలకు నగదు బహుమతులను అందజేశారు. సాయంత్రం డాన్స్ హంగామా కార్యక్రమంతో పాటు స్థానిక పైడిమాంబ నాట్య కళా మండలి వారిచే సామ్రాట్ సాంఘిక నాటిక ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. పరిసర గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఆయుష్ వెల్ నెస్ కేంద్రంలో ఉద్యోగాల భర్తీ

శ్రీకాకుళం: శ్రీకాకుళంలోగల ఆయుష్ వెల్ నెస్ కేంద్రంలో ఆవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ జె నివాస్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. వెల్ నెస్ కేంద్రంలో ఒక యోగా ఇన్ స్ట్రక్టర్, రెండు మసాజర్స్, ఒక స్వీపర్ పోస్టును భర్తీ చేస్తున్నామని దీనికి అర్హులైన అభ్యర్థులు ఏప్రిల్ 14వ తేదీ లోగా దరఖాస్తులు సమర్పించవచ్చని ఆయన పేర్కొన్నారు. 2020 జనవరి 31 నాటికి 18 నుండి 42 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన అభ్యర్థులు అర్హులని అయితే కేటగిరి వారీగా సడలింపులు ఉంటాయని చెప్పారు. వివరాలకు http://srikakulam.ap.gov.in వెబ్ సైట్ ను పరిశీలించగలరని ఆయన చెప్పారు. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఏప్రిల్ 14వ తేదీ లోగా ప్రాంతీయ సంచాలకులు, ఆయుష్ శాఖ, మధురవాడ, డి మార్ట్ ప్రక్కన, విశాఖపట్నం 48 చిరునామాకు దరఖాస్తులను సమర్పించాలని ఆయన కోరారు.

# విజయభాను సంపాదకీయం

## శాంతియుతంగా పరిష్కరించుకున్నదే కానీ....

మన దేశం ఏ సమస్యల్లో చిక్కుకున్నా సామరస్యంతో, శాంతియుతంగా పరిష్కరించుకున్నదే కానీ ఏ దేశంపైనా దాడి చేయలేదని, చైనా వలె ఆకస్మిక దురాక్రమణలకు పాల్పడలేదని పీవీ అన్నారు. దేశ రక్షణలో యువత పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. చైనాతో యుద్ధం సమయంలో దేశ యువతనుద్దేశించి పీవీ నరసింహారావు రాసిన ప్రత్యేకం వ్యాసం ఇది.

గత పదిహేనేండ్లలో మన విదేశాంగ ఆంతరంగిక విధానాల్లో బింబప్రతిబింబ భావమెంత వరకు కనిపించింది? ప్రపంచ దేశాలన్నింటికీ శాంతిపాఠాలు చెప్పి మనం చిల్లర మల్లర ఆంతరంగిక వ్యవహారాల్లో అశాంతి మార్గాలను అవలంబించకూడదు. విశ్వమానవ సమైక్యతను, సమానత్వాన్ని ఉద్బోధించిన మనం అడుగడుగునా కుల, మత, వర్గ, వ్యక్తి ద్వేషాలకు అవకాశమివ్వకూడదు.

మన దేశం శాంతి కాముకదేశం. మన జాతి ఎన్నడూ ఒకరితో కయ్యానికి కాలు దువ్వలేదు. మరొక దేశంపైన దాడి చేయలేదు. ఒకరి భూభాగం పైన కన్ను వేయలేదు. విశ్వ మానవ సౌభ్రాతృత్వానికీ, శాంతియుత సహజీవనానికీ మనమే బాటలు వేశాం. ఎంత విషమ సమస్యనైనా సరే, సామరస్యం ద్వారా పరిష్కరించవచ్చునని విశ్వసించాం. ఆ విశ్వాసాన్ని పురస్కరించుకొని అనేక సమస్యల పరిష్కారంలో సముచిత పాత్ర నిర్వహిస్తూ వచ్చాం. ఇదే మన సిద్ధాంతం. ఇదే మన సంప్రదాయం.

కానీ కాలం తారుమారైంది. శాంతికాముకత్వమంటే బలహీనత అనీ, సామరస్య ప్రవృత్తి అంటే చేతగానితనమనీ, సహజీవన విధానమంటే నిష్క్రియత్వమనీ- మన పొరుగుదేశమైన చైనా పాలకులు అపార్థం చేసుకున్నారు. అవసరమున్నా లేకున్నా యుద్ధానికే అలవాటుపడ్డ వారైనందున శత్రుదేశమేదీ అనువుగా కనపడలేదని మిత్రదేశంపైనే బలమదాలను ప్రదర్శించబూనారు. ప్రపంచ చరిత్రలో ఇటీవల కనీవినీ ఎరుగని అమానుషత్వం, శఠత్వం, సామ్రా జ్య కాంక్ష వారివేనన్న శాశ్వత దుష్కీర్తిని సాధించు కున్నారు. అయితే చైనా సేనల ఆకస్మిక దురాక్రమణకు భారతదేశం మరింత కాకలు తీరిందే కానీ చలించలేదు, ఛిన్నాభిన్నం కాలేదు. దేశ చరిత్రలో ఎన్నడూలేని ఉత్సాహం, ఐక్యభావం, నవ చైతన్యం చైనా దండయాత్ర ఫలితంగా వెల్లివిరిశాయి. ఈ నవ చైతన్యాన్ని సంఘటితపరచడమే నేడు మన ప్రథమ కర్తవ్యం.

ఏ ఉద్యమమైనా యువజనుల ఉత్సాహంతోను, అనుభవజ్ఞుల సలహా సంప్రదింపులతోను ముందుకు సాగుతుంటుంది. కావున నేటి దురాక్రమణను ప్రతిఘటించే కార్యక్రమం కూడా ప్రజా ఉద్యమ స్వరూ పం దాల్చవలెనంటే యువకులే దానికి వెన్నెముకగా నిలువక తప్పదు. దేశ రక్షణ కార్యక్రమంలో యువకులు ఏం చేయాలో చెప్పాలంటే, ఇంతవరకు యువకులేం చేస్తూ వచ్చారో క్లుప్తంగా సమీక్షించడం అసంగతం కాదనుకుంటాను. స్వాతంత్ర్యాన్ని ఒకసారి సాధించామంటే చాలు, అది ఎల్లకాలం సుస్థిరంగా తనంత తానే ఉంటుందన్న భావం మన దేశంలో కనీసం పరోక్షంగానైనా ప్రబలిందని అంగీకరించాలి. స్వాతంత్ర్య సముపార్జనం సందర్భంలో అశేష త్యాగాలు చేసి అచంచల దీక్షను ప్రదర్శించిన దేశ సేవకులెందరో రంగం నుంచి రాలిపోవడమో, తప్పుకోవడమో జరిగింది. నేటి యువకుల్లో చాలామంది స్వతం త్ర వాతావరణంలోనే జన్మించినవారు, బుద్ధి తెలిసినవారు. స్వాతంత్ర్య ఫలితాలకై పరస్పరం పోటీలు పడుతున్న సందర్భంలోనే వారి చైతన్యం ప్రారంభమైంది. వారు మల్లెపూలలా కనిపించే బియ్యాన్ని మాత్రమే చూశారు. కానీ ఎన్నిసార్లు దున్నితే, ఎన్ని నెలలు కష్టపడితే, ఎన్ని వడగండ్లను సహిస్తే, ఎన్ని కొడవళ్ళతో కోస్తే, చివరికి ఎన్ని రోకండ్లతో దంచితే ఆ బియ్యం తయారయ్యాయో తెలుసుకుంటేనే కాని వాటి విలువ తెలియదు. కావున భారత స్వాతంత్ర్య సమర చరిత్రను సమగ్రంగా తెలుసుకొని కేవలం మేధాపరంగానే కాక భావనాత్మకంగా నాటి త్యాగపూరిత వాతావరణంలో తాదాత్మ్యం పొందడం నేటి యువకుల ప్రథమ కర్తవ్యమైయున్నది.

## నేడే భీమిలి గ్రామదేవత శ్రీనూకాలమ్మ వారి చాటింపు

### - కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పండగ



భీమునిపట్నం: భీమిలీ గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ పండగ కోవిడ్ నిబంధనలు పాటిస్తూ జరుగుతాయని ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి అప్పికొండ అప్పలనాయుడు అన్నారు. మంగళవారం స్థానిక గంటస్థంభం వద్ద ఉత్సవ కమిటీ వారు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూకాలమ్మ వారి పండగ సందర్భంగా బుధవారం అనగా ఈరోజు అమ్మవారి చాటింపు కార్యక్రమం జరుగుతుందని. అలాగే కోవిడ్ నిబంధనలుపాటిస్తూ 10 వ తేదీన తొలేళ్ల ఉత్సవం,11న అనుపు మహోత్సవం,12 న పాపమ్మ పండగ ,13 న ఉగాది ( దుడ్డి అచ్చమ్మ పండగ ) భక్తులు ఎటువంటి అపోహాలకు లోనవకుండా అమ్మవారి దర్శనం చేసుకొని పండగ జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కోశాధికారి ఎచ్చెర్ల హరి, ఆర్గనై జింగ్ సెక్రటరీ. డింగి. దుర్గారెడ్డి ,

కో ఆర్డినేటర్. కోండ్రు. రామసూరప్పడు , కమిటీ సభ్యులు గంటా నూకరాజు, పి యోగి, సి. హెచ్. గౌరి నాయుడు, వాసుపల్లి జానీ, మైలపల్లి లక్ష్మణరావు, ఎం, సంజీవ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి చిత్ర పటానికి రూరల్, అర్బన్ విఆర్వో ల ఆధ్వర్యంలో పాలాభిషేకం



భీమునిపట్నం : సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయంలో విఆర్వోల పాత్ర ను గుర్తిస్తూ జిఓ నంబర్ 2 ను తీసుకుని వచ్చి నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సి.ఎం జగన్ మోహన్ రెడ్డి చిత్ర పటానికి రూరల్, అర్బన్ విఆర్వో ల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయంలో విఆర్వో లు ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు పంపిణీ చేసినప్పటికీ వారికి ఎటువంటి సముఖితస్థానం లేలనీ అన్నారు. అయితే సి.ఎం జగన్మోహన్ రెడ్డి విఆర్వో ల బాధను అర్థం చేసుకుని జిఒ నంబర్ 2ను అమలుచేయడం పై సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భీమునిపట్నం తహశీల్దార్ కె.వెంకట ఈశ్వర్రావు, డివిజన్ అధ్యక్షులు వెంకట అప్పారావు, మండల అధ్యక్షులు మంత్రి ప్రగడ.వీర్రాజు,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు డి.రామకృష్ణ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## డిడిఒ అధికారాన్ని పంచాయతీ కార్యదర్శులకు ఇవ్వాలని వినతి



కొయ్యూరు : మండలంలో నల్లగొండ గ్రామానికి వచ్చిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మిని కొయ్యూరు మండలం పంచాయతీ కార్యదర్శులు వినతి పత్రాన్ని అందజేశారు. ఇప్పటి వరకు పంచాయితీలో డిడిఓ అధికారాన్ని పంచాయతీ కార్యదర్శికే ఉండేదన్నారు. నేడు డిడివో అధికారాన్ని వీఆర్వోలకు ఇవ్వడంపై వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు సచివాలయాల్లో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలన్నీ, వీఆర్వోలకు ఇవ్వడం వలన నిర్వీర్యం చెందే అవకాశం ఉందని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిదృష్టికి తీసుకువచ్చారు. తమ సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమలో ఇన్‌చార్జ్ ఓపిఆర్ డి.రామగోవిందు, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, చిట్టిబాబు, హైమాతో పాటు పలువురు కార్యదర్శులు పాల్గొన్నారు.

## సమకాలీన సమయం

### 'అభ్యుదయ కిరణం - గురువు'

మనిషిని ఆదివాసి నుండి
అనంత లోకాలపై ఆధిపత్యానికి
సోపానాలు వేస్తూ
మానవ మేథోసంపత్తును
ఉన్నత శిఖరాలకు చేరుస్తున్న
ఒక వెలుగు కిరణం... గురువు
'విద్య ఒక తపస్సు
జీవితానికి అది... ఓ ఉషస్సు'
అన్న సూక్తిని నిజం చేస్తూ
అనుక్షణం శోధిస్తూ...
అనునిత్యం బోధిస్తూ...
విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పి
శిష్యోన్నతే గురుదక్షిణగా భావించి
దిశ నిర్దేశనంలో దిక్సూచియైన
దైవ స్వరూపుడు
మా గురువర్యులు

...కవితా రచన
ఆర్.శంకర్

## పంచాంగం

| మాసం : ఏకాదశి రా. 9.57<br>హస్త సా. 5.08 వ.రా. 12.49 ల 2.21 | బుధవారం<br>31-04-2021 |
|---|---|

**మేషం :** ఆంతరంగిక సమస్యలకు పరిష్కార మార్గం కానవస్తుంది. ముఖ్యుల రాకలు పెరుగుతాయి. ఆటోమొబైల్, ట్రాన్సుపోర్టు, మెకానికల్ రంగాలలోని వారికి చికాకులు తప్పవు. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు.

**వృషభం :** బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఉద్యోగస్తులకు స్థానమార్పిడి, కొత్త బాధ్యతలు చేపట్టే ఆస్కారం ఉంది. రాజకీయ నాయకులు తరచు సభా సమావేశాలలో పాల్గొంటారు. బంధుమిత్రులతో పట్టింపులు ఎదుర్కొంటారు. ఉమ్మడి వ్యాపారం సౌమ్యంగా సాగుతుంది.

**మిథునం :**మీ పాత సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కొంత నిరుత్సాహానికి గురవుతారు. కష్ట సమయంలో సన్నిహితులకు అండగా నిలుస్తారు. సోదరులతో సత్సంబంధాలు నెలకొంటాయి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ఆర్థిక విషయాలలో కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ ముఖ్యుల సహకారం వలన సమసిపోతాయి.

**కర్కాటకం :** కళాకారులకు రచయితలకు, పత్రికా రంగంలోని వారికి పురోభివృద్ధి కానరాగలదు. అలౌకిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆరోగ్య సమస్యలు తప్పవు. వస్త్ర, బంగారు, వెండి రంగాలలోని వారికి సంతృప్తి కానవస్తుంది. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిది.

**సింహం :** ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి చికాకులు తప్పవు. శ్రమాధిక్యత వల్ల అస్వస్థతకు లోనవుతారు. కళాకారులకు, రచయితలకు, పత్రికా రంగాలలోని వారికి అనుకూలమైన కాలం. ఉపాధ్యాయులకు ఒత్తిడి పెరుగుతుంది. స్థిరాస్తి అమ్మకం చేయాలనే మీ ఆలోచన మరికొంత కాలం వాయిదా వేయడం మంచిది.

**కన్య :** నూతన దంపతులకు కొత్తకొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. స్థిరాస్తి క్రయవిక్రయాలకు సంబంధించిన వ్యవహారాలలో మెళకువ అవసరం. దైవ కార్య క్రమాల పట్ల ఏకాగ్రత వహిస్తారు. ప్రత్యర్థులతో రాజీ కుదురుతుంది. న్యాయవాదులు చికాకులు ఎదుర్కొంటారు. బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం.

**తుల :** కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు పనివారలతో చికాకులు తప్పవు. ధనం నిల్వ చేయాలనే మీ ఆలోచన ఫలించదు. ఉద్యోగస్తులకు బాధ్యతలు అధికం అవ్వడంతోపాటు, ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. ఆపద సమయంలో మిత్రులు అండగా నిలుస్తారు. శత్రువులు మిత్రులుగా మారుతారు.

**వృశ్చికం :** స్త్రీలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించండి. బంధువుల రాక వల్ల మీ కార్యక్రమాల్లో అంతరాయం ఏర్పడుతుంది. వస్త్ర, బంగారు, వెండి వ్యాపారస్తులకు లాభదాయకంగా ఉంటుంది. మీరు చేసే కృషి వల్ల మీ ప్రతిభ వెలుగులోకి వచ్చి మంచి విజయం సాధిస్తారు. నిరుద్యోగులకు ఆశాజనకం.

**ధనుస్సు :** చిన్నతరహా పరిశ్రమలలోని వారికి వృత్తులలోని వారికి సంతృప్తి కానవస్తుంది. మధ్యవర్తిత్వం వహించుటవల్ల మాటపడతారు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. భాగస్వాముల మధ్య మనస్పర్థలు తలెత్తినా సమసిపోగలవు. కమ్యూనికేషన్స్, ఏజెన్సీ రంగాలలో వారికి సంతృప్తి కానవస్తుంది.

**మకరం :**పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి మార్పులే అనుకూలిస్తాయి. ప్రేమికులు ప్రతి విషయంలోనూ మితంగా వ్యవహరించడం క్షేమదాయకం. కోర్టు వ్యవహారాలు వాయిదాపడటం మంచిది. రాజకీయాలలోని వారు ప్రత్యర్థులు పెరుగుతున్నారని గమనించండి. నిర్మాణ పథకాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం :** ప్రింటింగ్ రంగాల వారికి శ్రమించిన కొలదీ ఆదాయం అన్నట్లుగా ఉంటుంది. ప్రయాణాల్లోను, వాహనం నడుపుతున్నపుడు మెళకువ వహించండి. ఇంటా బయటా ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటారు. ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. మీ సంతానం వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది.

**మీనం :** మీరు తలపెట్టిన పనిలో ప్రోత్సాహం లభిస్తుంది. పత్రికా రంగంలో వారికి పురోభివృద్ధి కానవస్తుంది. సోదరీ, సోదరుల మధ్య అవగాహన కుదరదు. స్త్రీలకు తల, కళ్లు, నరాలకు సంబంధించిన చికాకులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ప్రశంసలు అందుతాయి. మీ శ్రీమతి ఇచ్చిన సలహా పాటించడం మంచిది.

# అభివృద్ధి, సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

### - ఆర్ఒఎఫ్ఆర్ పట్టాలు గిరిజనులకు వరం - జలకళతో రైతులకు మేలు

### - పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మీ



కొయ్యూరు : అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం కొయ్యూరు మండలం నల్లగొండ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ జంప రాజకుమారి విజయోత్సవ ర్యాలీకి ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జల్లి బాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలందరూ సమిష్టిగా కష్టపడి రాబోయే రోజుల్లో జెడ్పీటీసీ, 14 ఎంపిటిసి స్థానాల్లో అధిక మెజార్టీతో గెలవాలన్నారు. ఓటు అడిగే హక్కు ఒక్క వైయస్సార్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందిస్తున్న జగనన్నకు అందరూ తోడుగా నిలవాలన్నారు. నూతనంగా సర్పంచ్‌లకు తన సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే అభయమిచ్చారు. రాబోయే రోజుల్లో జెడ్పీటీసీ అభ్యర్థి వారా నూకరాజును, ఎంపిటిసి అభ్యర్థి కొప్పు రాజులమ్మను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జడ్పిటిసి అభ్యర్థి వారా నూకరాజు మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో 33 సర్పంచ్‌లో గాను 26 సర్పంచ్ అభ్యర్థులు వైయస్సార్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు గెలిచినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. కొన్ని కారణాల వల్ల ఓటమి చెందిన అభ్యర్థులు నిరుత్సాహ పడకుండా ఉండాలన్నారు. బిసి కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల ప్రజలందరూ వైయస్సార్ పార్టీని గెలిపించుకోవడం మంచి శు భపరిణామన్నారు. రాబోయే రోజుల్లో జెడ్పీటీసీ, ఎంపిటిసి, అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిచి ఎమ్మెల్యేకు కానుకగా ఇవ్వాలన్నారు. వైసిపి మండల మహిళా అధ్యక్షురాలు కొప్పు రాజులమ్మ మాట్లాడుతూ నాలుగు పంచాయతీలలో జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసి పంచాయతీల సర్పంచ్ నుంచి గెలిపించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. వైసిపి యూత్ సభ్యులు, గ్రామస్తుల సహకారంతో విజయం సాధించామన్నారు. స్థానిక సర్పంచ్ జంప రాజకుమారి మాట్లాడుతూ 16 నెలల పాటు వాలంటరీగా కొనసాగి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసి, వాలంటరీ ఉద్యోగానికి రాజీనామా చేసి, సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచినందుకు స్థానిక ఎమ్మెల్యేకు ఎంతో రుణపడి ఉంటానని తెలిపారు. అలాగే పంచాయతీ అభివృద్ధికి తన వంతు కఋషి చేస్తానని తెలిపారు. మండల పార్టీ నాయకులు బడుగు రమేష్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో 33 పంచాయతీగానే 26 పంచాయతీలను



గెలిచినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రతి గ్రామంలోనూ డ్రైనేజీలు, సిసి రోడ్లు, మంచినీటి సౌకర్యం, రహదారుల ఏర్పాటుకు ఎమ్మెల్యే చేసిన కృషి మరువలేనిదన్నారు. మండలంలో వైయస్సార్ సిపి పార్టీ బలంగా ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను పంపిణీ చేశారు. అక్కడి నుండి రావణాపల్లిలో ఏర్పాటు చేసిన జలకళ కార్యక్రమానికి హాజరయ్యారు. పాడుగు చలపతిరావు అనే రైతుకు ఉచిత బోరు మంజూరు అయింది. దీంతో ఎమ్మెల్యే ఆ బోరును ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తలతో ఆమె మాట్లాడారు. రాబోయే రోజుల్లో మండల నాయకులు అందరూ, కలిసికట్టుగా పనిచేసి జడ్పిటిసి, ఎంపీపీలు కైవసం చేసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అప్పన్న వెంకటరమణ, దోని బాబ్జి, సుధాకర్, గాడి సత్తిబాబు, ఎంపిటిసి అభ్యర్థి బిరిజన అప్పారావు, చింతపల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జల్లి హలియారాణి, నాయకులు జల్లి బాబులు, బకులురు సర్పంచ్ శ్రీనుతో పాటు కొయ్యూరు ఎంపిడిఒ మేరీరోజ్, కొయ్యూరు సీఐ ఎస్.వెంకటరమణ, కొయ్యూరు ఎస్సై దాసరి నాగేంద్ర, అటవీశాఖ సిబ్బంది డిఆర్ ఓ కె.వెంకటరమణ, ఫారెస్ట్ సెక్షన్ అధికారి రమేష్ పడాల్, కొండబాబు, దుర్గా ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు బార్ అసోసియేషన్‌లో చెలంకూరి రామకృష్ణ ప్యానెల్ ఘన విజయం




అన్నవరం/ప్రత్తిపాడు.....తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లోని ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ నందు ప్రతిష్టాత్మకంగా జరిగిన చెలంకూరి.రామకృష్ణ ప్యానెల్ కి మరియు బుగతా.శివ నారాయణ ప్యానెల్ కి మధ్య జరిగిన ఎన్నికలలో చెలంకూరి.రామకృష్ణ ప్యానెల్ ఘన విజయం సాధించారు.20 ఓట్లు మెజారిటీతో ప్రెసిడెంట్ అభ్యర్థి చెలంకూరి.రామకృష్ణ విజయం సాధించగా, 20 ఓట్లు మెజారిటీతో వైస్ ప్రెసిడెంట్ అభ్యర్థి పిల్లి.బలరాముడు విజయం సాధించగా,21 ఓట్లు మెజారిటీతో సెక్రటరీ అభ్యర్థి రాజాల.చిట్టిబాబు విజయం సాధించగా,22 ఓట్లు మెజారిటీతో జాయింట్ సెక్రటరీ అభ్యర్థి సోము.గౌరీ శంకర్ విజయం సాధించగా, 20 ఓట్లు మెజారిటీతో ట్రెజరర్ అభ్యర్థి సింహాద్రి.సూరిబాబు విజయం సాధించగా,20 ఓట్లు మెజారిటీతో స్పోర్ట్స్ మరియు కల్చరల్ సెక్రటరీ అభ్యర్థి కూచిమంచి.సూర్య ప్రకాశరావు విజయం సాధించారు.అనంతరం లేడీ రెప్రజెంటేటివ్ గా ఎం.రత్నకుమారి,లైబ్రరీ సెక్రటరీగా జొన్నాడ.రాజేష్ లను ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చెలంకూరి.రామకృష్ణ ప్యానెల్ ను పలువురు న్యాయవాదులు తదితరులు అభినందించారు.

## జారీ చేయబడిన ఉత్తర్వుల నెం.2 ను రద్దు చేయలి




అనంతగిరి : అనంతగిరి పంచాయతీ రాజ్ వ్యవస్తను నిర్వీర్యం చేస్తూ జారీ చేయబడిన ఉత్తర్వుల నెం.2 ను రద్దు చేయవలసినదిగా కోరుతూ అనంతగిరి మండలములో ర్యాలీ నిర్వహించిన పంచాయతీ రాజ్ శాఖ మండల పరిషత్ కార్యాలయపు మినిస్టీరియల్ సిబ్బంది కే. మధుసూదనరావు, సీనియర్ , సాంబశివరావు, టైపిస్ట్, పంచాయతీ విస్తారనాదికారి బి. మల్లేశ్వర రావు, మరియు పంచాయతీ గ్రామ కార్యదర్శులు కే. కనకబాబు, రామస్వామి, భాస్కర్, జోగారావు మరియు సచివాలయ సిబ్బంది అయిన డిజిటల్ అసిస్టెంట్లు, సచివాలయ వైద్య సిబ్బంది, మహిళా పోలీసు సిబ్బంది పాల్గొని, అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారివారికి సదరు ప్రభుత్వ ఉత్తర్వుల నెం. 2 రద్దు చేయమని వినతిపత్రం సమర్పించినారు.

## న్యాయమైన ఒప్పందానికి సిద్ధం కావాలి




గాజువాక: స్టీల్ కార్మికుల న్యాయమైన వేతన ఒప్పందానికి సిద్ధం కావాలి అని స్టీల్ గుర్తింపు యూనియన్ అధ్యక్షులు జె. అయోధ్య రామ్ డిమాండ్ చేశారు. మంగళవారం స్టీల్ గుర్తింపు యూనియన్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ప్రధాన పరిపాలనా భవనం ఎదుట ధర్నా నిర్వహించారు. దీనిలో పెద్ద ఎత్తున కార్మికవర్గం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

అనంతరం జరిగిన సమావేశంలో జె. అయోధ్య రామ్ మాట్లాడుతూ స్టీల్ కార్మికుల వేతన ఒప్పందం కాలం ముగిసి 4 సంవత్సరాల 3 మాసాలు అయ్యిందని అన్నారు. 16-3-21 న జరిగిన సమావేశంలో కూడా యాజమాన్యం వైఖరిలో మార్పురాలేదని ఆయన వివరించారు. గడచిన వేతన ఒప్పందంలో అంగీకరించిన 17% ఎం జి బితగ్గకూడదని ఆయన అన్నారు. ఒప్పంద కాలం 5 సంవత్సరాలుగా ఉండాలని ఆయన కోరారు. గ్రాట్యుటీ చెల్లింపులో ఎటువంటి కోతలు విధించరాదని ఆయన స్పష్టం చేశారు. 31-3-21 న జరిగే చర్చల్లో యాజమాన్యం తన విధానాలపై స్పష్టంగా వివరించి వేతన ఒప్పందం ద్వారా స్టీల్ కార్మికులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

స్టీల్ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి వై. టి. దాస్ మాట్లాడుతూ వేతన ఒప్పందంలో జరుగుతున్న జాప్యంవల్ల కార్మికవర్గన్ని తీవ్ర మనస్తాపానికి గురిచేస్తోందని ఆయన అన్నారు. ఎన్ జె సి ఎస్ మొదటి సమావేశం నుంచి యాజమాన్యం దుర్మార్గపు లక్షణం ప్రదర్శిస్తోందని ఆయన దుయ్యబట్టారు. బానిసత్వానికి వ్యతిరేకంగా ఉక్కు కార్మికులు పోరాటాలతో ప్రతిఘటిస్తు,ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించరని ఆయన తెలిపారు. కనుక ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి తక్షణమే వేతన ఒప్పందం పై కార్మికవర్గనికి అనుకూలంగా నిర్ణయం తీసుకోవాలి లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో స్టీల్ గుర్తింపు యూనియన్ నాయకులు జె. సింహాచలం, బి. అప్పారావు, గణపతి రెడ్డి, సిహెచ్. సన్యాసిరావు, డి. సురేష్ బాబు, రాంకుమార్, కరణం సత్యారావు, మహాలక్ష్మి నాయడు, యు. రామస్వామి, యు. వెంకటేశ్వర్లు తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## సులబ్ కాంప్లెక్స్ ను వినియోగంలోకి తేవాలి




అరకు లోయ : సామాజిక ప్రజా మరుగుదొడ్లు సులబ్ కాంప్లెక్స్ ను తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని స్థానిక ప్రజా ప్రతినిధులు లకు పార్టీ డిమాండ్ చేసింది మంగళవారం పర్యాటక కేంద్రమైన ఆంధ్ర ఊటీ అరకు లోయ పెద్దల బుడ్డు గ్రామ పంచాయితీ లో గల సామాజిక ప్రజా మరుగుదొడ్లను పరిశీలించాలని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పి శాంతకుమారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పి. చిన్న స్వామి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎం. ప్రేమ్ కుమార్ నగరంలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న సులబ్ కాంప్లెక్స్ ను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పర్యాటక ప్రాంతమైన ఆంధ్రా ఊటీ అరకులోయలో నూతన సామాజిక ప్రజా మరుగుదొడ్లు నిర్మించి కపోగా దూర ప్రాంతాల నుండి వచ్చిన పర్యాటకులు మహిళలు ఇబ్బందికి గురి చేస్తున్నారన్నారు ఇప్పటికైనా స్పందించి సులబ్ కాంప్లెక్స్ వినియోగంలోకి తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ నుండి పి చిన్నస్వామి ఎం. ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు ఈ క్రమంలో పలువురు ఉన్నారు

## జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



అనకాపల్లి ..గ్రామ రెవెన్యూ అధికారులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుకుంటూ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ ఏ శ్రీనివాసరావు, చేతుల మీదుగా మంగళవారంన అనగా మధ్యాహ్నం లంచ్ టైం లో అన్ని మండల కేంద్రం లలో అనగా తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో గ్రామ రెవెన్యూ అధికారులు ను డీ డీ ఓ లుగా నియమిస్తూ జి. ఓ ఇచ్చిన గౌరవ ముఖ్యమంత్రి షేర్ అభిషేకంతో ముంచెత్తారు జిల్లా అధ్యక్షులు రమకాను, జిల్లా ప్రధాన కార్యదర్శి పేతురు ఆదేశాలు మేరకు అనకాపల్లి మండలంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ముంతాజ్ బేగం, ఈశ్వరరావు లు ఉన్న మండల నాయకులు డివిజన్ నాయకులు, జిల్లా నాయకులు, ఏ వి గణపతి (గణేష్), అనంతరామయ్య, మండల సంఘ అధ్యక్షుడు వెంకట చలపతి రావు, కార్యదర్శి శేషగిరి, ఏరుకు నాయుడు, గ్రామ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సైట్ ఇంజనీర్ల సమస్యల పరిష్కారానికి కృషి

### - జీతాలు, సర్వీస్ ఎక్స్ టెన్షన్ ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

### - రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



గుడివాడ : గ్రామీణ నీటి సరఫరా, శానిటేషన్ విభాగంలో సైట్ ఇంజనీర్లుగా పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు ( నాని ) చెప్పారు. మంగళవారం కృష్ణాజిల్లా గుడివాడ పట్టణం రాజేంద్రనగర్లోని నివాసంలో మంత్రి కొడాలి నానిని ఏపీ రూరల్ వాటర్ సప్లై అండ్ శానిటేషన్ సైట్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు ఎం కరుణాబాయి , ఆర్ కృష్ణకుమారి , ప్రశాంతి , సరిత , సుధీర్ , కృష్ణ , వీ బ్రహ్మయ్య , ఎం నాగేశ్వరరావు తదితరులు కలిశారు .

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ నీటి సరఫరా , పారిశుద్ధ్య విభాగంలో 2006 వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి తమను సైట్ ఇంజనీర్లుగా నియమించారని చెప్పారు . దాదాపు వెయ్యి మంది ఆయా విభాగంలో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తూ వస్తున్నారని తెలిపారు . ఏఈ , ఏఈఈలు లేని మండలాల్లో సెక్షన్ ఆఫీసర్ గా తమకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు . ఈ ఉత్తర్వుల ప్రకారం గ్రామీణ నీటి సరఫరా , పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న 84 మంది సెక్షన్ ఆఫీసర్స్ గా సమర్థవంతంగా విధులను నిర్వహిస్తున్నామని చెప్పారు.

వీరందరికీ 2020 సెప్టెంబర్ నెల నుండి జీతాలు ఇవ్వడం లేదన్నారు . తమతో పాటు పంచాయతీరాజ్ డిపార్ట్ మెంట్ ఉద్యోగులు 79 మంది కూడా సైట్ ఇంజనీర్లుగా పనిచేస్తున్నారని , వీరికి మాత్రం జీతాలను అందజేస్తున్నారని తెలిపారు . బకాయి పడిన జీతాలు , తమ సర్వీకు ఎక్స్టెన్షన్ ఇప్పించాలని కోరారు . అనంతరం మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ సైట్ ఇంజనీర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు . ఈ కార్యక్రమంలో వైసీపీ రూరల్ మండల అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్ తదితరులు పాల్గొన్నారు .

## ప్రజా సమస్యలపై దృష్టిని పెట్టాలి

### - పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యలు పరిస్కరించుకోవాలి

### - స్థానిక సంస్థలలో పనిచేయడం మంచి అవకాశం - కాకినాడ యం.పి వంగా గీతా విశ్వనాద్



పెద్దాపురం : పార్టీలకు అతీతంగా పట్టణ ప్రజల ప్రధాన సమస్యలను పరిష్కరించడంలో కౌన్సిలర్లు కృషిచేయాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు వంగా గీతా విశ్వనాధ్ పేర్కొన్నారు. మంగళవారం పెద్దాపురం పురపాలక సంఘం మునిసిపల్ కౌన్సిల్ హాల్ నందు తొలి సాధారణ కౌన్సిల్ సమావేశం ఛైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతయారు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి కాకినాడ యం.పి గీతా విశ్వనాధ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థలలో కౌన్సిలర్లుగా పనిచేయడం మంచిఅవకాసమని ఆమె తెలిపారు. ఏపుడుకప్పుడు ప్రజల సమస్యలు పెరుగుతూనే వుంటాయని, అంచెలంచెలుగా వాటిని పరిస్కరించుకోవలసి వుంటుందని అన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని తాగునీరు, డ్రైనేజీ, వీధి లైట్లు ప్రధాన సమస్య, వీటి పరిష్కారానికి కౌన్సిలర్లు చర్యలు తీసుకోవాలని చెప్పారు. కొత్తగా వచ్చిన కౌన్సిలర్లకు మునిసిపల్ అధికారులు శిక్షణ ఇవ్వాలని తెలిపారు. పట్టణంలో సమస్యలకు ఒక ప్రణాళిక తయారు చేసుకుని వాటి పరిష్కారానికి మునిసిపల్ అధికారులు కౌన్సిలర్లు సమిష్టిగా కృషి చేయాలన్నారు. పెద్దాపురం నియోజక వర్గంలో అభివృద్ధికి సంబంధించి ఇంచార్జ్ దవ్వులూరి దొరబాబుతో కలిసి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్, వైస్ ఛైర్మన్, కౌన్సిలర్లుకు యం.పి అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఇంఛార్జి దవ్వులూరి దొరబాబు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి, ప్రజల నమ్మకానికి, పాలక మండలి కృషి చేయాలని తెలిపారు. వార్డులలో వున్న ప్రతి సమస్యను గుర్తించి మునిసిపల్ అధికారులు దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు అవకాశం మిచ్చారని చెప్పారు. యం. పి గీతా విశ్వనాథ్ తో కలిసి ప్రత్యేకమైన నిధులు మంజూరుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా అందరికీ అభినందనలు తెలియజేశారు. అనంతరం మునిసిపల్ కౌన్సిలర్లు ను ఇంచార్జి దవ్వులూరి దొరబాబు, వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ యం.పి కి పరిచయం చేసారు. ఛైర్ పర్సన్,వైస్ ఛైర్మన్, కౌన్సిలర్లు మునిసిపల్ కమిషనర్ జె. సురేంద్ర, మునిసిపల్ అధికారులు, పట్టణంలో 31 సంఘాల ప్రతినిధులు, వంగా గీతా విశ్వనాథ్ ను, దవ్వులూరి దొరబాబును పూలమాలలతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ముందుగా ఛైర్ పర్సన్, వైస్ ఛైర్మన్, కౌన్సిలర్లుకు,మునిసిపల్ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం సమావేశంలో మునిసిపల్ అధికారి రవి 8 పేజీల అజెండాను సభ్యులకు చదివి వినిపించారు. ఛైర్ పర్సన్ అజెండా కౌన్సిల్ సభ్యులు అంగీకారంతో ఆమోదించారు. ఈ సమావేశంలో 7వ వార్డు కౌన్సిలర్ వి. రాజశేఖర్,10వ వార్డ్ కౌన్సిలర్ టి. సత్యభాస్కర్,1వ వార్డ్ కౌన్సిలర్ ఆరేళ్ల వీరరాఘవులు,2వ వార్డు ఆకుల కృష్ణ బాలాజీ,5వ వార్డు కౌన్సిలర్ విడదసారి నాగేంద్ర, 28వ వార్డు పప్పాల దుర్గారావు, 26వ వార్డు యర్రా శ్రీను సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలో పందులు, వీధి కుక్కలు బారి నుండి మునిసిపల్ అధికారులు ప్రజలను కాపాడాలని, తాగునీరు, పైపులైన్ వాల్స్ మైంటైన్స్, వేములవారి సెంటర్ నుండి వెంకటేశ్వర స్వామి గుడి వద్ద నున్న రోడ్డు సమస్య, టిడికో హౌసింగ్ సమస్య, స్కూల్ టీచర్ల కొరత, పట్టణంలో శానిటేషన్ మరియు సిబ్బంది ఏర్పాటు, పెండింగులో వున్న రోడ్ల నిర్మాణం, పశువుల నీళ్ళ తొట్టి ఏర్పాటు తదితర అంశాలపై సమావేశంలో ఛైర్ పర్సన్ దృష్టికి కౌన్సిలర్లు తీసుకునిరావడం జరిగింది.

ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ జి. సురేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం టిడికో ఇళ్ళను 300 sft వారికి పూర్తిగా ఉచితంగా ఒక్క రూపాయికే రిజిస్ట్రేషన్ చేసి త్వరలో అందించడానికి చర్యలు తీసుకుందని ,అదేవిధంగా మిగతా sft హౌసెస్ కూడా చెల్లించిన సొమ్మును తగ్గించడం జరిగిందని, త్వరలోనే అందరికీ రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్లను అందించడం జరుగుతుందని అన్నారు. పైపులైన్ కు సంబంధించి తరుచు వాటర్ ఫోర్స్ గా వచ్చి ప్లాస్టిక్ పైపులు తరుచు రిపేర్ రావడంవల్ల వీటిని శాశ్వత పరిష్కారం కోసం HDPE పైపులైన్ నిర్మించడానికి చర్యలు తీసుకున్నామని సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ నాగేశ్వరరావు, మునిసిపల్ డి.ఈ ఆదినారాయణరావు, టి.పి.ఎస్ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి సమాజంలో బాలబాలికల హక్కులకోసం కృషి




విశాఖపట్నం : నేటి సమాజంలో బాలబాలికల హక్కులకోసం కృషి చేస్తున్న స్వచ్ఛందసేవాసంస్థల పనితీరుపట్ల విశాఖ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కే కే వీ బులికృష్ణ సంతృప్తి వ్యక్తం చేసారు.మంగళవారం పౌరగ్రంధాలయంలో చైల్డ్ లైన్ మరియు సీడ్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై ఉపన్యసించారు.బాలల సంక్షేమం కోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలకు అన్నివిధాలా సహకరిస్తామని తెలిపారు.చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ శ్యామలారాణి మాట్లాడుతూ బాబా బాలికల రక్షణ కోసం ప్రత్యేకంగా 1098 టోల్ ఫ్రీ నెంబర్ కేటాయించినట్లు తెలిపారు.చిన్నపిల్లలు తల్లి తండ్రుల నుంచి కానీ,సవతి తల్లిదండ్రుల నుంచి కానీ బంధువులనుంచి కానీ ఎటువంటి వేధింపులు ఎదుర్కొన్నా 1098 కు తెలియపరిస్తే తమకు సమాచారం వస్తుందని వెంటనే తాము తగిన చర్యలు

తీసుకుంటామన్నారు.కరోనా లాక్ డౌన్ సమయంలో ఎక్కువగా పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు.బాల్యవివాహాలు,లైంగిక వేధింపులు ఎక్కువయ్యాయని తెలిపారు. పిల్లలమీద వేధింపులు,బాల్యవివాహాలు వంటి మీద ఒక్కోరకంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.బాలబాలికల రక్షణే ముఖ్యోద్దేశమని తెలిపారు.ఈ సమావేశంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ సీతా మహాలక్ష్మి,జిల్లా ప్రొబేషన్ అధికారి సత్యనారాయణ, చైల్డ్ లైన్ డైరెక్టర్ సన్యాసి రాజు తదితరులు పాల్గొన్నారు.సీడ్ ఆర్గనైజేషన్ కన్వీనర్ డేవిడ్ రాజు కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించారు.

# రంగస్వామి మెజార్టీ కోసమే ఎన్నికల ప్రచారం...

## : మల్లాడి






చెప్పిన విషయాలు తెలిసిందే మరో రెండు రోజుల్లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్డీఏ కూటమి విజయం కోసం ఎన్నికల ప్రచారం చేపట్టనున్నారు యానంలో రంగస్వామి ఎన్నికల గుర్తు జగ్గు గుర్తు పై అత్యధిక ఓట్లు వేసి అఖండ మెజారిటీతో పంపిస్తారని ధీమా వ్యక్తం చేశారు

యానం : 31 సంవత్సరాల రాజకీయ ప్రయాణంలో ఓటమి ఎరుగని నాయకుడిగా ఆరు సార్లు యానం నుండి ఎమ్మెల్యేగా మంత్రిగా ప్రశంసలందుకున్న నేను యానం నియోజకవర్గం నుండి నలభై సంవత్సరాల పైబడి రాజకీయ ప్రయాణం లో అనేక పర్యాయములు పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా మంత్రులుగా ఎమ్మెల్యేగా పదవులను అధిరోహించి ప్రజా సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన ఎన్ ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్ డి ఎ కూటమి లో కాభోయే ముఖ్యమంత్రి అభ్యర్థి రంగస్వామిని యానం నియోజకవర్గం నుండి పోటీలో పెట్టి అఖండ మెజార్టీతో గెలిపించేందుకే నా అలుపెరగని ఎన్నికల ప్రచారం అంటూ మల్లాడి కృష్ణారావు మంగళవారం నాయకుల సమావేశంలో మాట్లాడారు పుదుచ్చేరి వ్యాప్తంగా ఉన్నా కారేకాల్ , మహే, యానం, పుదుచ్చేరి ప్రాంతాలలో (మక్కల్ తలైవార్) ప్రజా నాయకుడు అని ముద్ర వేసుకున్న రంగస్వామి ని యానం నియోజకవర్గ అభివృద్ధి , సంక్షేమం, ఉపాధి కల్పన కోసం యానం అసెంబ్లీ ఎన్నికల బరిలో దించానని రంగస్వామి తోనే అభివృద్ధి సాధ్యమని మల్లాడి కృష్ణారావు అన్నారు తాను ఇప్పటివరకూ 24/7








ప్రజలలో మమేకమై ప్రజా నాయకుడిగా పేరు ప్రతిష్ఠలు పొందటమే కాకుండా మూడు సార్లు ఉత్తమ ఎమ్మెల్యే గా అసెంబ్లీలో అవార్డులు పొందిన తన ముందు స్వతంత్ర అభ్యర్థి అశోక్ చేస్తున్న జిత్తుల మారి నక్క యాషాలకు జూన్ ఆరో తారీఖున యానాం ప్రజలు ఓట్లతో బుద్ధి చెబుతారని రంగస్వామి అఖండ మెజారిటీతో పుదుచ్చేరి ముఖ్యమంత్రి పీఠాన్ని ఎక్కిస్తారు అని అన్నారు పుదుచ్చేరి వ్యాప్తంగా ఉన్న 30 నియోజకవర్గాలలో ఎన్డీఏ కూటమిలో 23 స్థానాల్లో విజయం సాధించి ముఖ్యమంత్రి పీఠాన్ని రంగస్వామి కట్ట పెట్టబోతున్న విషయాన్ని ఆయన వ్యక్తపరిచారు ఐదు సంవత్సరాల కాలంగా కాంగ్రెస్ పాలనలో కుంటుపడిన అభివృద్ధి, సంక్షేమ, ఉపాధి మరింత జరిగే విధంగా చర్యలు చేపడతామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారాం పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రకటించిన విషయం విదితమే అదేవిధంగా అమిత్ షా జేపీ నడ్డా తదితర కేంద్ర మంత్రుల పుదుచ్చేరి లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం ఖాయమని



# తాత్కాలికమైన ప్రలోభాలకు లొంగకుండి

*- రంగసామిని అఖండ మెజారిటీతో గెలిపించాలి - శెట్టిబల్జి సదస్సులో రాజ్యసభ సభ్యులు పిల్లిబోస్, మంత్రి వేణు*



యానాం : యానాం నియోజకవర్గంలో ఏప్రిల్ 6న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో మాజీ మంత్రి మల్లాడి బలపరిచిన ఎన్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్ రంగ సామి ని అఖండ మెజారిటీతో గెలిపించాలని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ పేర్కొన్నారు. స్థానిక బెజవాడ గార్డెన్స్లో అగ్నికుల క్షత్రియ కళ్యాణ మండపం లో శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మల్లాడి కి మద్దతుగా నిలవాలని ఆదేశించారని తెలిపారులో ఈసారి ఎన్నికలలో మల్లాడి యానాం ప్రజల అభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయాన్ని అభినందించారు.తన పదవిని త్యాగం చేసి పుదుచ్చేరి రాజకీయాల్లో నిస్వార్థ పరుడైన రంగస్వామి ని యానాం ఎన్నికలలో పోటీ చేయించి తన ఊరిని మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాలని ఆలోచించటం అభినందనీయమని, రంగస్వామి విజయం కోసం బీసీలంతా సమిష్టిగా పనిచేసి మరోసారి బీసీల ఐక్యతను చాటాలని కోరారు. అతి కీలకమైన ఎన్నికల సమయంలో ఓటు వేసే ముందు విజ్ఞతతో ఆలోచించి సమర్థుడైన నాయకుడిని ప్రజలు ఎన్నుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి అభ్యర్థి రంగస్వామి కి ఓటు వేసి గెలిపిస్తే యానం మరింత అభివృద్ధి పదంలో ముందుకు వెళుతుందని వెల్లడించారు. ఇప్పటి వరకు జరిగిన యానం ఎన్నికలలో ప్రజలు నిజాయితీగా ఓటు వేశారని, దానినే కొనసాగించాలని, తాత్కాలిక ప్రలోభాలకు లోను కావద్దని కోరారు. ఎంత చేసినా చిన్న చిన్న బేదాభిప్రాయాలు రావడం సహజమని, అటువంటివి ఏమైనా ఉన్నా అవి పరిగణలోకి తీసుకోకుండా సరి చేసుకుని బీసీలంతా రంగస్వామి విజయం కోసం కృషి చేయాలని కోరారు. బీసీల ఐక్యత కు మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు చేసిన కృషిని సభలో వివరించారు. అదేవిధంగా తాళ్లరేవు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుడుపూడి శివన్నారాయణ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి యానం లో జరిగిన అభివృద్ధిని ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. నిజాయితీపరుడైన మల్లాడి కృష్ణారావు మా నాయకుడు అని చెప్పుకోవడానికి గర్వంగా ఉందన్నారు. అటువంటి నాయకుడు బలపరిచిన సీఎం అభ్యర్థి రంగస్వామికి అన్ని సామాజిక వర్గాల ప్రజలు అండగా నిలిచి అఖండ మెజారిటీతో విజయం అందించాలని కోరారు. అనంతరం శెట్టిబలిజ సంఘం ప్రతినిధులు పిల్లి సుభాష్ చంద్రబోస్ మంత్రి వేణులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్థానిక శెట్టిబలిజ సంఘం ప్రతినిధులు మట్టపర్తి సుబ్బారావు, గుత్తుల రామారావు, చీకట్ల సత్యనారాయణ , మట్టపర్తి గణేష్, పిల్లి త్రిమూర్తులు, పంపన నాగేశ్వరరావు, మట్టపర్తి లోవరాజు, నీలపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### నూకాలమ్మ అమ్మవారి రెండవ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న

### *2వ వార్డ్ కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మిఅప్పలనాయుడు దంపతులు*

భీమునిపట్నం : జీవీఎంసీ 2వ వార్డ్ కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, అప్పలనాయుడు దంపతులు కె నగర పాలెం నూకాలమ్మ అమ్మవారి రెండవ వార్షికోత్సవ వేడుకలలో, సంతపేట లోని కొత్తఅమ్మవారి ఆలయం లో మరియు సంగివలస పోలమాంబ ఆలయం లో పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు.

ప్రజలు అందరు సుఖ సంతోషాలతో జీవించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# వాకౌట్ కంటే ముందే సమావేశాన్ని ముగించారు

### *చురుకుదనంతో చతురతను చాటుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి*



నర్సీపట్నం : అత్యంత రసవత్తరంగా నర్సీపట్నం మున్సిపాలిటీ లోని మొదటి కౌన్సిల్ సమావేశం మంగళవారం జరిగింది. చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి ప్రసంగానికి ముందు కౌన్సిలర్ బేతిరెడ్డి రత్నం ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం పెద్ద బొడ్డేపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ వేలం పాటలకు సంబంధించి ప్రతిపాదన పెట్టినప్పుడు ముందుగా మంచి నీటి గురించి చర్చించాలని కౌన్సిలర్ చింతకాయల పద్మావతి పట్టుపట్టారు. మంచి నీటి సమస్య పై పూర్తి సమాచారాన్ని తీసుకున్నానని రెండు రోజుల తర్వాత మరలా సమావేశం ఏర్పాటు చేస్తామని చైర్ పర్సన్ అన్నారు. దీనికి వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు మద్దతు పలికారు. కౌన్సిలర్ కోనేటి రామకృష్ణ తదితరులు లేచి తమ మద్దతును తెలిపారు. మరొకమారు చింతకాయల పద్మావతి లేచి మంచినీటి కోసం చర్చ జరగకపోతే వాకౌట్ చేస్తామంటూ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ...... ఉన్న సమయంలో, చైర్పర్సన్ అత్యంత చురుకుదనాన్ని ప్రదర్శించి సభకు ధన్యవాదాలు తెలియజేస్తూ సభ ముగిసింది అని ప్రకటించి , టిడిపి కౌన్సిలర్ లు వాకౌట్ చేసే అవకాశం ఇవ్వకుండా తన చాంబర్కు వెళ్ళిపోయారు. అదే సమయంలో టిడిపి కౌన్సిలర్లు ఒక్కసారిగా లేచి బయటకు రావడంతో సభ ముగించడం అనేది ముందు జరిగిందా...... టిడిపి కౌన్సిలర్లు వాకౌట్ చేయడం ముందు జరిగిందా....... అనే నిర్ణయాన్ని ఖచ్చితంగా చెప్పలేకపోయారు. అక్కడున్న వారు



కూడా దీన్ని గమనించలేకపోయారు. దీంతో సభలో ఉన్న వారి కంటే సభను టీవీలో వీక్షిస్తున్న వారికి, ప్రత్యక్షంగా చూసిన వారికి కొంత అయోమయం నెలకొనడం లో తప్పు లేదనిపిస్తుంది. కానీ కచ్చితమైన సమాచారం ప్రజలకు ఇవ్వడంలో కొంతమంది ఇబ్బందులకు గురై బహిరంగంగానే విమర్శలకు తావిచ్చారు. వీడియోలు చూసి నిర్ణయాన్ని ప్రజలకు వదిలేయాలి అని చాలా మంది అభిప్రాయపడ్డారు.

# ఆర్ వో ఎఫ్ ఆర్ క్లైమ్ లను వేగవంతంగా పూర్తి చేయండి

### *సబ్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఆదేశం...*



నర్సీపట్నం : ఆర్ వో ఎఫ్ ఆర్ పట్టాలకు సంబంధించిన మొత్తం క్లైమ్ లను రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు సమన్వయంతో వేగవంతంగా పూర్తిచేయాలని సబ్ కలెక్టర్ ఎన్ మౌర్య అదేశించారు. మంగళవారంసాయంత్రం రోలుగుంట, నాతవరం,గొలుగొండ,రావికమతం, కోటవురట్ల మండల తహశీల్దార్ లు,వీ ఆర్ వో లు, ఫారెస్ట్ అధికార్ల తో సబ్ డివిజన్ స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం మండలాల నుండి వచ్చిన మొత్తం క్లైమ్ లు, వాటి విస్తీర్ణములు ఫారెస్ట్, మరియూ రెవెన్యూ అధికారులు సమన్వయం తో పరిశీలించి , జీ పీ ఎస్ సర్వే మ్యాప్ లను చేసి నివేదికలను వెంటనే సమర్పించాలన్నారు. క్లైమ్ లను పరిశీలించి జిల్లా కలెక్టర్ వారి ఆమోదం నిమిత్తం పంపడం జరుగు తుందన్నారు. అనంతరం ఆర్వో ఎఫ్ ఆర్ పట్టాదార్ పుస్తకాలను పీ వో ఐ టీ డీ ఏ పాడేరు కార్యాలయం లో సంబంధిత మండల అధికారులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. క్లైమ్ దార్ల కు సంబంధించిన డేటా నిర్దేశిత ఫారమ్ లో నింపడానికి ఆధార్ కార్డు, ఫోటో లు తప్పని సరి అన్నారు. పూర్తి వివరాలతో కూడిన డేటా ను వెబ్ పోర్టల్, గిరి భూమి సాఫ్ట్ వేర్ అప్ లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు.

ఈ సమావేశం లో సబ్ డి ఎఫ్ వో సి హెచ్ ధర్మ దీక్షిత్, ఐదు మండలాల తహసిల్దార్ లు, ఫారెస్ట్ రేంజ్ అధికారులు, తదితరులు హాజరయ్యారు.



# వేసవిలో పశువులను సంరక్షించుకోవాలి

### కేడిపేట పశువైద్యాధికారి ప్రతాప్‌కుమార్



గొలుగొండ : వేసవిలో పశువులను సంరక్షించుకోవాలని కేడిపేట పశువైద్యాధికారి రుత్తల ప్రతాప్‌కుమార్ అన్నారు. కేడిపేటలో సోమవారం ఆత్మ నర్సీపట్నం ఆధ్వర్యంలో పాడి రైతులకు పశువులు, గొర్రెలు, మేకలు యాజమాన్య పద్ధతిపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్‌కుమార్ మాట్లాడుతూ వేసవిలో పశువులు, మేకలు, గొర్రెలు పెంపకం దారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాటికి సోకే వ్యాధులు, వ్యాధి నిరోధక టీకాలు వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ పశు వైద్యాధికారి రమేష్, సర్పంచ్ లోచల సుజాత, ఆత్మ సిబ్బంది, హరిబాబు, వైద్య సిబ్బంది దొరబాబు పాల్గొన్నారు.

# సయాటిక సమస్యకు హోమియో వైద్యం

సయాటిక శరీరంలో కెల్లా అతి పెద్ద నరం. ఎల్-4, ఎల్-5, ఎస్-1, ఎస్-2, ఎస్-3 వెన్ను పూసల నుంచి వెళ్లే నరాల మీద ఒత్తిడి పడిన కారణంగా కాలు వెనుక భాగంలో నొప్పి మొదలవుతుంది. దీనినే సయాటిక నొప్పి అంటాం. సాధారణంగా ఈ నొప్పి వీపు కింది భాగంలో మొదలై, పిరుదుల నుండి, ఆతరువాత తొడ కాలు వెనుక భాగం మడమల వరకు పాకుతూ ఉంటుంది. తిమ్మిర్లు రావడం, స్పర్శ తగ్గిపోవడం, మంటలు రావడం వంటి లక్షణాలతో పాటు నడిచే తీరులోనూ మార్పు వచ్చేస్తుంది.

ప్రపంచ వ్యాప్తంగా నేడు కొన్ని మిలియన్ల మంది సయాటిక బారిన పడుతున్నారు. వృద్ధులు మధ్యవయసు వారే కాదు యుక్తవయస్కుల్లోనూ కొందరు ఈ సమస్యకు గురవుతూ ఉంటారు. సయాటిక నొప్పి భరించలేనంత తీవ్రంగా ఉండడంతో పాటు ఒక దశలో అసలు కదల్లేని స్థితి కూడా ఏర్పడవచ్చు.

బ్యూరో ఆఫ్ లేబర్ స్టాటిస్టిక్స్ అధ్యయనం ప్రకారం సయాటిక కారణంగా ప్రపంచ వ్యాప్తంగా సుమారు 62 శాతం మంది ఏవో కొన్ని సందర్భాల్లో తమ విధులకు హాజరు కాలేకపోతున్నారని తేలింది. నిజానికి సకాలంలో గుర్తించి సరియైన చికిత్స తీసుకుంటే ఈ సమస్యనుంచి బయటపడటం చాలా సులువు. సయాటిక అనగానే శస్త్ర చికిత్స అంటారేమోనని చాలా మంది భయపడుతూ ఉంటారు.

కానీ, ఆ అవసరం లేకుండానే కేవలం హోమియో మందులతోనే ఈ సమస్య తగ్గిపోతుంది. మందులతో పాటే యోగా, ఫిజియో థెరపీ కూడా తీసుకుంటే సమస్యను సమూలంగా నివారించవచ్చు.

సయాటిక శరీరంలో కెల్లా అతి పెద్ద నరం. ఎల్-4, ఎల్-5, ఎస్-1, ఎస్-2, ఎస్-3 వెన్ను పూసల నుంచి వెళ్లే నరాల మీద ఒత్తిడి పడిన కారణంగా కాలు వెనుక భాగంలో నొప్పి మొదలవుతుంది. దీనినే సయాటిక నొప్పి అంటాం. సాధారణంగా ఈ నొప్పి వీపు కింది భాగంలో మొదలై, పిరుదుల నుంచి, ఆతరువాత తొడ కాలు వెనుక భాగం మడమల వరకు పాకుతూ ఉంటుంది. తిమ్మిర్లు రావడం, స్పర్శ తగ్గిపోవడం, మంటలు రావడం వంటి లక్షణాలతో పాటు నడిచే తీరులోనూ మార్పు వచ్చేస్తుంది.

ఎందుకిలా ? - నర్వ్ కంప్రెషన్: నరాల మూలాల ( నర్వ్ రూట్స్) మీద ఒత్తిడి పడటం.

- స్పైనల్ డిస్క్ హెర్నియేషన్ : ఎల్-4, ఎల్-5 నరాల మూలాలు ఒత్తిడికి గురై సరైన భంగిమలో వంగడం వీలు కాక పక్కకు జరగడం.
-స్పైనల్ స్టీనోసిస్: ఎముకల్లో ఏర్పడే స్పర్శ వల్ల వెన్నుముక ఒత్తిడికి లోనుకావడం.
- పైరిఫార్మిస్ సిండ్రోమ్ : దెబ్బలు, గాయాలు తగిలిన కారణంగా పిరిఫార్మిస్ కండరం నర్వ్‌రూట్ ఒత్తిడికి గురికావడం
- సాక్రోఇలియక్ జాయింట్ డిస్క్ ఫంక్షన్ : శరీర శ్రమ, వ్యాయామం లేకపోవడంతో కీళ్లు సరిగా పనిచేయకపోవడం
- గర్భం : నిండు గర్భిణితో ఉన్నప్పుడు అంటే చివరి నెలలో శిశువు బరువు పెరిగి నర్వ్ రూట్స్ ఒత్తిడికి లోనవడం వంటి కారణాలతో సయాటిక నొప్పి వస్తూ ఉంటుంది.

పరీక్షలేమిటి ?

కొన్ని రకాల వ్యాయామాలు చేయించడం ద్వారా డాక్టర్ సయాటిక సమస్యను నిర్ధారిస్తారు.

ట ఎంఆర్ ఐ స్కాన్ ద్వారా డిస్క్ హెర్నియేషన్, డిస్క్ ప్రొలాప్స్ వంటి సమస్యల నిర్ధారణ అవుతుంది. ఏ నరం ఎక్కడ ఒత్తిడికి గురవుతోందో కూడా తె లిసిపోతుంది.


నొప్పి వచ్చిన ప్రతి సారీ చాలా మంది మెడికల్ షాప్ వెళ్లి ఏదో ఒక మాత్ర తెచ్చేసుకుని వేసుకుంటూ ఉంటారు. కాస్త ఉపశమనం అనిపించగానే అసలు చికిత్స విషయంలో నిర్లక్ష్యంగా ఉండిపోతారు. ఇలా ఎక్కువ కాలం మాత్రలతో గడిపేస్తే ఒక దశలో అసిడిటి, అల్సర్, వంటి జీర్ణాశయ సమస్యలు రావ చ్చు.

హోమియో వైద్యం

ముందు ఎక్స్‌రే, ఎంఆర్ఐల రిపోర్టుల ఆధారంగా సయాటికా నిర్ధారణ అయితే శస్త్ర చికిత్స లేకుండానే ఈ సమస్య మందులతో పూర్తిగా తగ్గిపోతుంది. రస్టాక్స్: కొందరికి కండరాలు వాచి నొప్పి రావడం, నొప్పితో పాటు తిమ్మిర్లు, నరం బిగుసుకుపోయి నొప్పి తొడలనుంచి కిందికి వ్యాపిస్తూ ఉంటుంది. కూర్చుని లేవగానే నొప్పి తీవ్రమవుతుంది. కొద్దిసేపు నడవగానే త గ్గిపోతుంది. ఇలాంటి వారికి రస్టాక్స్ మందు బాగా పనిచేస్తుంది. సర్వైకల్ స్పాండి లోసిస్, లుంబార్ స్పాండిలోసిస్ సమస్యలను కూడా ఈ మందు బాగా తగ్గిస్తుంది.

కోలోసింథ్ : కొందరిలో నరాలు లాగినట్లయి నొప్పి మరీ తీవ్రంగా ఉంటుంది. నొప్పి పిరుదుల నుంచి మొదలుకుని మోకాలు, పాదం దాకా పాకుతుంది. నడచినా, ఆ భాగాన్ని ముట్టుకున్నా, చల్లటి వాతావరణంలో ఉన్నా నొప్పి ఎక్కువవుతుంది. వేడి కాపడం వల్ల కొంత ఉపశమనం కలుగుతుంది. కుడి కాలికి వచ్చే సయాటికకు ఈ మందు చక్కగా పనిచేస్తుంది.



# ఉద్యోగస్తులు ఎదుర్కొనే అనారోగ్య సమస్యలు - నివారణ !

ప్రస్తుత జీవన శైలి చాలా కష్ట ంగా మారుతున్నది. ఉరుకుల పరుగుల జీవితంతో చాలా మంది అనేక సమ స్యలను ఎదుర్కొంటు న్నారు. ముఖ్యం గా పనిచేసే ఉద్యోగస్తులు సరైన ఆహారం, విశ్రాంతి, నిద్ర, లేకపోవడం వల్ల అనే ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవల్సి వస్తోంది. ప్రస్తుత కార్పొరేట్ రంగంలో బిజీబిజీ జీవితాలు, టార్గెట్లు, డే అండ్ నైట్ షిఫ్టులు వల్ల వెన్నునొప్పి మొదలకొని, మానసిక, భౌతిక ఆరోగ్యాన్ని దెబ్బతీసే ఒత్తిడి వరకూ అనేక రకాలైన జబ్బుల భారీన పడాల్సి వస్తోంది. మరియు ప్రస్తుత రోజుల్లో పనిచేసే ఉద్యోగస్తువులు ఇటువంటి ఆరోగ్యసమస్యలను లెక్క చేయకుండా..వారి అలవాట్లు, అభిరుచుల, ప్రాశ్చాత్య పోకడలతో అనారోగ్యాలకు స్వాగతం పలుకుతున్నారు. ఉదాహరణకు, చాలా మంది పనిచేసే ఉద్యోగస్తులు హెల్తీ డైట్ ను పాటించరు. దాంతో అనేక రకాల అనారోగ్య సమస్యలను అంటే ఉన్నట్లుండి బరువు పెరగడం, అనీమియా, హార్మోనుల అసమతుల్యత, దాంతో మహిళల్లో రుతుక్రమ సమస్యలు ఇంటివంటి మరికొన్ని సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఉద్యోగస్తులకు మరో చెడు అలవాటు సరైనా వ్యాయమం లేక పోవడం వల్ల కూడా అనేక ఆరోగ్య సమస్యలు(బాడీపెయిన్స్, రక్తప్రసరణ సరిగా జరగకపోవడం, అలసట, తలనొప్పి)కు దారితీస్తోంది. ఎక్కువ సమయం కంప్యూటరల్ల ముందు కూర్చొనే పనిచేయడం వల్ల ఆనారోగ్యలక్షణాలు మరిన్ని పెరుగుతాయి. ఎక్కువసమయం కూర్చొవడం వల్ల మెడనొప్పి, వెన్నునొప్పి, కళ్ళ మసకలు బారడం, బాన పొట్ట వంటి లక్షణాలు ఎదుర్కోక తప్పదు. ప్రస్తుత జనరేషన్ లో వందకి తొంబైశాతం కంప్యూటర్లు లేదా ల్యాప్ టాప్ లకు అడిక్ట్ అయిపోయుంటారు. క్రమం తప్పకుండా వీటి ముందు కూర్చోవడం వల్ల కంటి ఆరోగ్యం దెబ్బతింటుంది. దాంతో అనేక సమస్యలు ఎదుర్కోవల్సి వస్తుంది. ఇక చాలా మందికి నైట్ షిఫ్టులు, లేదా లేట్ నైట్ వర్క్ వల్ల కూడా అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవల్సి వస్తుంది. నిద్రలేమి వల్ల కూడా ఆరోగ్యం దెబ్బతి అనారోగ్యపాలు చేస్తుంది. మరి పనిచేసే వారికి సాధారణంగా ఎదురయ్యే అనారోగ్య సమస్యలు ఒక సారి పరిశీలించండి...

**మెడనొప్పి:** కంప్యూటర్ ముందు ఎక్కువ సమయం గడపడం వల్ల మెడ నొప్పి ఎక్కువగా బాధిస్తుంది. అందువల్ల మద్య మద్యలో చిన్న విరామాలు తీసుకోవడం వల్ల కండరాలకు కొంత సడలింపు జరిగి రక్తప్రసరణ జరుగుతుంది.

**కళ్ళు మండుట:** కంప్యూటర్ లేదా ల్యాప్ టాంప్ ముందు కూర్చొని ఎక్కువ సమయం స్క్రీన్ వైపు తదేకంగా చూడటం వల్ల కళ్ళు మంటకు దారితీసి, కళ్ళు ఎర్రగా మారుతాయి. కాబట్టి ప్రతి గంటకొకసారి ద్రుష్టిని పక్కకు మరల్చడం చాలా అవసరం. లేదా ఒక రెండు నిముషాలు బ్రేక్ తీసుకోండి. సీట్లోనే వెనకు కూర్చొని కళ్ళను రెండు నిముషాల పాటు మూసుకొని విశ్రాంతి కల్పించండి.

**అకలిలేకపోవడం:** ఉదయం సమయంలేదనో లేదా మీటింగ్స్ వల్లనో మీరు సరైన టైంలో ఆహారం తీసుకోకపోవడం వల్ల ఆకలి తగ్గిపోతుంది. ఇది ఒక అలవాటుగా మారి, తర్వాత ఆరోగ్య సమస్యలు, అజీర్ణం తలెత్తుతుంది.

**అజీర్ణం:** ఒక్కసారిగా ఎక్కువ ఆహారాన్ని తీసుకొన్నప్పుడు తప్పనిసరిగా చిన్న నడక చాలా అవసరం. కొన్ని సందర్భాల్లో మీరు తీసుకొనే పెద్దమొత్తం ఆహారం మిమ్మల్ని మీ సీట్లో నుండి కదలివ్వదు. అలాగే కూర్చొంటే అజీర్ణంకు దారితీస్తుంది.

**బెల్లీ ఫ్యాట్:** ఆఫీస్సుల్లో జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం వల్ల అదనపు బరువు పెరుగుతారు. ఆఫీసుల్లో చాలా మంది ఫ్రైడ్ స్నాక్స్ మరియు ఫాస్ట్ ఫుడ్స్ ఎక్కువగా తీసుకోవడం వల్ల అధిక బరువుకు దారితీస్తుంది. మరి బెల్లీ ఫ్యాట్ తగ్గించాలంటే లోక్యాలరీ ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవాలి.




**తలనొప్పి:** పని ఒత్తిడి వల్ల వచ్చే సాధారణ అనారోగ్య సమస్య తలనొప్పి. కొంతమందైతే ఏకంగా మైగ్రేన్ తలనొప్పితో బాధపడాల్సి వస్తుంది. ఇది ఒత్తిడి వల్ల ఎక్కువ అవుతుంది.

**ఒత్తిడి:** పనిచేసే వారిలో చాలా ఎక్కువగా సహజంగా కనిపించే ఆరోగ్య సమస్య స్ట్రెస్ (ఒత్తిడి). ఒత్తిడి ఎక్కువగా ఉండటం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఎదురౌతాయి.



ఒత్తిడి వల్ల ఫిజికల్ గాను, మెంటల్ గాను సమస్యలను ఎదుర్కొంటారు. కాబట్టి సాధ్య మైన ంత వరకూ ఒత్తిడి తగ్గించుకోవడానికి ప్రయత్నించాలి.

**నిద్రలేమి:** లేట్ నైట్ వరకూ పనిచేయడం లేదా సరిగా విశ్రాంతి తీసుకోకపోవడం వల్ల నిద్రలేమి సమస్య ఎదురౌవుతుంది. పని ముఖ్యమే, కానీ శరీరానికి మరియు మైండ్ కు నిద్రకూడా అంతకంటే ముఖ్యం అని తెలుసుకోవాలి.



**బ్యాక్ పెయిన్:** వెన్నునొప్పి పనిచేసే ఉద్యోగస్తులు అధికంగా బాధించే ఆరోగ్య సమస్యలో ఒకటి. కాబట్టి మీరు కూర్చొనే, భంగిమ, కీబోర్డ్ పొజిషన్ సరిగా చూసుకోవాలి. **వ్యాయామం లేకపోవడం:** చాలా మంది పనిచేసే ఉద్యోగస్తులు ఉదయం లేవడానికి చాలా బద్దకిస్తారు. ఆ బద్దకాన్ని పక్కన పెట్టి రోజుకు అరగంట వ్యాయామం చేయడం చాలా అవసరం. ప్రతి రోజూ వ్యాయామం చేయడం వల్ల అనేక ఆరోగ్యప్రయోజనాలను పొందవచ్చని మీకు తెలిసుండకపోవచ్చు. అంతే కాదు , వ్యాయామం వల్ల శరీరం మొత్త రక్తప్రసరణ వల్ల గుండె మరియు మైండ్ ఆరోగ్యంగా ఉంటుంది. మరియు ఒత్తిడి నుండి తక్షణ ఉపశమనం కలిగిస్తుంది.

# యవ్వనం.. మార్గదర్శకత్వం

మనిషి జీవితంలోని వివిధ దశలలో యుక్త వయస్సు (టీనేజ్) ఎంతో కీలకమైనది. ఈ వయస్సులో ఎన్నో ఆశలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకురకడానికి పరుగులు పెడుతుంటారు. ఈ వయస్సులోనే వారి శరీరంలో ఊహించని మార్పులు చోటుచేసుకోవడం గమనార్హం.

దీంతో వారికి బయటి ప్రపంచంతో పరిచయం పెట్టుకోవాలని కూడా తహతహలాడుతుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో వారికి తల్లిదండ్రుల తోడు అవసరం. కాని కొంతమంది వారికి వారే వేరొక తోడు కోసం వెతుకులాడుతుంటారు. ఈ వయస్సులో వారిని ముందుకు నడిపించడానికి ఒక మార్గదర్శకుడు లేక మార్గదర్శకురాలు కావలంటున్నారు మానసిక వైద్యనిపుణులు.

అది తల్లిదండ్రులు కావచ్చు లేదా స్నేహితులు కావచ్చు. వీరిలో ఎవరైనా కూడా వారికి తోడుగా వుండాలని కోరుకుంటుంటారు.

యుక్త వయస్సులోకి ప్రవేశించిన పిల్లల్లో శారీరకంగా, మానసికంగానే కాకుండా వారి ఆలోచనలలో కూడా చాలా మార్పులు సంభవిస్తాయి. ఈ వయస్సులో వారికి బయటి ప్రపంచం ఆకర్షణీయంగా కనపడుతుంది. లోకం కొత్త కొత్తగా కనపడుతుంది.

దీంతో వారిలో హింస, కోపం, మద్యం తీసుకోవడం, వివిధ మత్తు పదార్థాలకు బానిస కావడం, అమ్మాయిలు...అబ్బాయిల పట్ల, అబ్బాయిలు...అమ్మాయిల పట్ల ఆకర్షితులవడం తదితర మార్పులు సంభవిస్తాయి. ఇలాంటి తరుణంలో వారికి మంచి మార్గదర్శకులు లభించకపోతే వారు చెడు మార్గాల వైపు ఆకర్షితులౌతారు. దీంతో వారి భవిష్యత్తు అంధకార కూపంలో మునిగి పోతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

యుక్త వయస్సు (టీనేజ్) లో ఏర్పడే స్నేహాల వలన వారి జీవితం ఆధారపడి వుంటుంది. అది తమ జీవితాన్ని స్వర్ణమయం చేసుకోవచ్చు లేదా అంధకారమయంగాకూడా చేసుకోవచ్చు. ఈ వయస్సులో పిల్లలు తమ కోపిష్టి తల్లిదండ్రులను ఏమాత్రం సమర్థించరు. వారికి కావాల్సింది మంచి తోడు, మార్గదర్శకులని పరిశోధకులు తెలిపారు.

మరి మామాట కూడా కాస్త వినండి...

యుక్త వయస్సులోవున్న పిల్లలను తమ తల్లిదండ్రులు ఇంకా చిన్న పిల్లలుగానే చూస్తారు. ఆ తర్వాత వారు కాస్త సర్దుకుంటారని ఊరుకోకూడదు. అది తల్లిదండుల అపోహేనని విశ్లేషకులు పేర్కొన్నారు. నేటి పిల్లలే రేపటి పెద్దలు. వారికున్న స్వాతంత్ర్యానికి భంగం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

వారిని ఓ కంట కనిపెట్టడం మంచిది. అంతే కాని తీవ్రంగా మందలించడం, దూషించడం చేయకూడదు. వారితో సానుకూలంగా వ్యవహరించాలే తప్ప కఠినంగా ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యవహరించకూడదని వారు పేర్కొన్నారు.

యుక్తవయస్సులోకొచ్చిన తర్వాత వారికి ప్రేమ, సెక్స్‌కోరికల పట్ల విపరీతమైన కోరికలు కలుగుతాయి. తమ శరీరంలో జరిగే మార్పులు పరిశర ప్రభావాలాను వారు నిత్యం గమనిస్తుంటారు. దీంతో అదేంటో తెలుసుకోవాలనే తపన విపరీతంగా వుంటుంది.

ఇలాంటి సమయంలో వారికి ఓ తోడు అవసరం. ఈ సందర్భంలో తల్లిదండ్రులు తమ పిల్లలతో ఓ స్నేహితునిగా మెలగడానికి ప్రయత్నం చాలి. దీంతో వారి మనసులోనున్న అలజడికి సమాధానంగా మీ స్నేహం వారికి తోడ్పాటవుతుంది. వారికి ఇంకేవైనా సమస్యలు వచ్చినప్పుడు వాటిని పరిష్కరించడానికి ప్రయత్నించండి.



మీ ఆప్తుల సలహాలు తీసుకోవచ్చు

ఒక వేళ మీ పిల్లలు వారి ఆరోగ్యం, ప్రేమ, తదితర విషయాలకు సంబంధించి మీతో మాట్లాడడానికి సంకోచిస్తుంటే మీకు పూర్తిగా నమ్మకస్తులైన ఆప్తులతో మాట్లాడి వారి ద్వారా సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించండి. దీంతో మీ పిల్లలు తమ మనసులోనున్న బరువును తగ్గించిన వారవుతారు.

మీకు సహాయపడే ఆ ఆప్తుడు లేదా ఆప్తురాలు బయటివారే కానవసరం లేదు. మీ కుటుంబ సభ్యుల్లో ఎవరైనా ఒకరు కావచ్చు. వీలైతే వైద్యులు, మానసిక సలహా నిపుణుల అవసరం కూడా తీసుకోవచ్చు. ఇలా చేస్తే వారి మానసిక పరిస్థితిని మీరు అర్థంచేసుకుని వారికి తోడుగా నిలబడగలరు. మీకున్న ప్రతి సమస్యను బాధలను సంయమనంతో పరిష్కరించుకోవచ్చు. మీరు మీ పిల్లల యొక్క ప్రశ్నలకు సరైన సమాధానాలను ఇవ్వకుండా వారితో కోపంగా వ్యవహరిస్తే మీరు వారి మనసును గెలవలేరు. అంటే మీ పట్ల వారికి ఏ మాత్రం ప్రేమాభిమానాలుండవు.

జీవితంలో ఎవరి తోడైనా కావచ్చు. ఆ తోడు జీవితాన్ని పూలపాన్పు చేయనూవచ్చు లేదా ముళ్ళపొదలుగానూ మార్చవచ్చు. మీ టీనేజ్ పిల్లలతో ఓ క్రమశిక్షణ కలిగిన తల్లిదండ్రులుగానే కాకుండా స్నేహితులుగా మెలగడానికి ప్రయత్నంచండి.

# స్నేహం లాభాపేక్షను కోరదు

ఒకానొక రోజున ఓ లేడిపిల్లలకు అలా నది ఒడ్డుకు వెళ్లి షికారు చేయాలనిపించింది. అనుకున్నదే తడవుగా నదీ తీరానికి వెళ్లిన లేడిపిల్ల హాయిగా తిరగసాగింది. అలా పచార్లు చేస్తుండగా దానికి నీటిలో పెద్ద చేప ఒకటి కనిపించింది. నీళ్ళల్లో నుండి పైకి ఎగురుతూ, కిందికి పడుతూ ఉండే చేపను చూసిన లేడి పిల్లకు భలే ముచ్చటేసింది.

చేప ఫీట్లను చాలాసేపు అలాగే చూస్తుండిపోయిన లేడిపిల్లకు ఓ అద్భుతమైన ఆలోచన వచ్చింది. అదేంటంటే... నీటిలో ఇలా విన్యాసాలు చేసే చేపతో, నేలపైన చెంగు చెంగున గంతులేయగలిగే తాను స్నేహం చేస్తే ఎలా ఉంటుందని మనసులో అనుకుంది లేడిపిల్ల. అలా అనుకున్న లేడిపిల్ల చేపను పిలిచి తన మనసులోని మాటను బయటపెట్టింది. అమ్మో.. భూమిమీద తిరిగే ఈ జంతువుతో నాకేమైనా ప్రమాదం సంభవిస్తే అని ఆలోచించిన చేపపిల్ల, అయినా ఈ లేడిపిల్ల తననేమీ చేయదులే అని మనసులోనే అనుకోసాగింది చేప. కాసేపటి తరువాత లేడిపిల్ల అభ్యర్థనకు చేప తన అంగీకారాన్ని తెలిపింది.

స్నేహమేరా జీవితం...!

ఎలాంటి లాభాపేక్షా లేకుండా చేసేదే స్నేహం కాబట్టి, నువ్వేమీ బాధపడవద్దు, మనం ఎప్పటికీ స్నేహితులుగానే ఉందామని చెప్పి, చెంగు చెంగున ఎగురుకుంటూ అడవిలోకి వెళ్లిపోయింది అందాల లేడిపిల్ల.

ఇంకేముంది చేప, లేడిపిల్ల ఇద్దరూ మంచి స్నేహితుల యిపోయారు. ప్రతిరోజూ అవి రెండూ కలుసుకుని నీటిలో విశేషాలను, భూమిపైన విశేషాలను కథలు కథలుగా చెప్పుకుని సంతోషపడుతుండేవి. చేప తనకు తెలిసిన ఫీట్లను రోజుకొకటి చేసి చూపిస్తుంటే లేడిపిల్లకు చెప్పలేనంత సంతోషం కలిగేది. అలాగే లేడిపిల్ల గంతులేస్తూ ఎగరటం చూసి చేపకు కూడా చెప్పలేనంత ఆనందం కలిగేది. ఇలా గడు స్తుండగా ఒకరోజు నది ఒడ్డున కూర్చొని నీటిలోని చేపతో కబుర్లు చెబుతున్న లేడిపిల్లపైకి తోడేలు ఒకటి దాడి చేసింది. అయితే వెంటనే తేరుకున్న లేడిపిల్ల తన శక్తికొద్దీ దాంతో పోరాడింది.

అయితే నదీ తీరంలో ఇసుక ఎక్కువగా ఉండటంతో అది అంతగా నిలదొక్కుకోలేక పోయింది. వెంటనే తనకు ఏదైనా సాయం చేయమని చేపని అడిగింది. అయ్యో...! మిత్రమా.. నేను నీటిలో ఏమైనా సరే చేయగలనుగానీ, నేలమీదకు వస్తే నేను ఏమీ చేయలేను సరికదా, కాసేపట్లోనే చచ్చిపోతానని చెప్పింది చేప. అవును కదా అనుకున్న లేడిపిల్ల ఏలాగోలా తోడేలును నిలవరించింది. ఎంతసేపటికీ దారిలోకి రాని లేడిపిల్లను వదిలేసి తోడేలు ఎంచక్కా పారిపోయింది. అప్పుడు మిత్రమా... నువ్వు ఆపదలో ఉన్నప్పుడు నేను ఆదుకోలేక పోయాను. ఇక మన స్నేహానికి అర్థమేముంటుంది చెప్పు.

అందుకే నేను నీకు మిత్రుడిగా ఉండేందుకు తగనని చెప్పి బాధపడింది చేప. ఇది విన్న లేడిపిల్ల, నువ్వు నేలపైన పోరాడగలిగితే నా దారిన నన్ను వదిలేసేదానివి కాదు కదా, ఒకవేళ నీటిలో ఏదయినా ఆపద జరిగితే, నేను కూడా నీకు సాయం చేయలేను కదా...! అంటూ ఓదార్చింది. ఇంకా... నువ్వు నీటిలో అయితే ఎలాగోలా నన్ను కాపాడేదానివి, నేను కూడా నేలపైనే కదా ఏమైనా చేయగలను. కాబట్టి నువ్వేమీ బాధపడాల్సింది లేదు మిత్రమా అని చేపతో అంది లేడిపిల్ల. ఎలాంటి లాభాపేక్షా లేకుండా చేసేదే స్నేహం కాబట్టి, నువ్వేమీ బాధపడవద్దు, మనం ఎప్పటికీ స్నేహితులుగానే ఉందామని చెప్పి, చెంగు చెంగున ఎగురుకుంటూ అడవిలోకి వెళ్లిపోయింది అందాల లేడిపిల్ల.

# జివిఎంసి అధికారులతో మేయర్ అవగాహన సమావేశం



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు నూతనంగా ఎన్నికైన మేయర్, డిప్యూటీ మేయర్ కు సంస్థలో పనిచేస్తున్న వివిధ విభాగాలు చేపడుతున్న పనులపై అవగాహన కల్పించే నిమిత్తం కమిషనర్ ఆయా విభాగాధిపతులతోను, జోనల్ కమిషనర్లతోను మంగళవారం జివిఎంసి ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మొదటగా జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతిపెద్ద కార్పోరేషనైన విశాఖపట్నం కార్పోరేషన్ లో వివిధ విభాగాలు పనిచేస్తున్నాయని వాటిపై పాలకులకు అవగాహన అవసరమని అందువలన ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు అందరూ వారు నిర్వహిస్తూన్న విధులను గూర్చి మేయర్, డిప్యూటీ మేయర్ కు వివరించాలని సూచించారు. మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ ఒక వైపు కార్పొరేటర్లు, మరోవైపు అధికారులు తో సమన్వయము చేసుకొంటూ నగారాభివృద్ధికి తోడ్పడతానని పేర్కొన్నారు. ప్రస్తుతం కోవిడ్ - 19 నగరంలో విస్తృతంగా ఉన్నందున చేపడుతున్న చర్యలు వివరించాలని సి.ఎం.ఓ.హెచ్.ను కోరారు.

మాస్కులు ధరించడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, గుంపులలోనికి వెళ్ళకుండా ఉండడం వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని మేయర్ సి.ఎం.ఓ.హెచ్. కు సూచించారు. వేసవి కాలంలో, నీటి ఎద్దడిపై తీసుకుంటున్న చర్యలు గూర్చి నీటి సరఫరా విభాగపు పర్యవేక్షక ఇంజనీరు ను అడుగగా పర్యవేక్షక ఇంజనీరు వేణుగోపాల్ బదులిస్తూ ఇటీవల రూ.3.00కోట్లతో ఆమోదించిన 44 పనులు చేపడుతూ జివిఎంసి పరిధిలో ముఖ్యంగా విలీన ప్రాంతాలలో నీటి ఎద్దడి తెలెత్తకుండా చేస్తున్నామన్నారు. అనంతరం, అదనపు కమిషనర్లు ఆషాజ్యోతి, ఎ.వి.రమణి, సన్యాసిరావు మాట్లాడుతూ వారి అధ్వర్యంలో నడుస్తున్న వివిధ విభాగాల విదులపై మేయర్, డిప్యూటీ మేయర్ కు వివరించారు. ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ మంగపతి, జె.డి.(అమృత్) విజయ భారతి, ఎఫ్.ఎ. ఎ.ఓ. మల్లికాంబ, డి.పి.ఓ. చంద్రిక, కార్యదర్శి లావణ్య కూడా వారి అధ్వర్యంలో నడుస్తున్న శాఖల విధులగురుంచి మేయర్ కు తెలిపారు.

ఎ.డి.హెచ్. దామోదర రావు నగరంలో చేపడుతున్న హరితాభివృద్ధి, పార్కుల విస్తరణ, మొదలగు వాటిపై అవగాహన కల్పించగా, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసరు శ్రీనివాస్ నగర పరిధిలో గల 142 స్కూళ్ళ లో నాడు - నేడు, స్మార్ట్ సిటీ క్రింద చేపడుతున్న అభివృద్ధి పనులు, విద్యాభివృద్ది పై

అవగాహన కల్పించారు. బాల్యం ప్రాజెక్టు ఆఫీసరు, బాల్యం పథకం క్రింద అమలవుతున్న ప్రోగ్రాములను వివరించారు. ప్రాజెక్టు డైరెక్టరు(యు.సి.డి.) వై. శ్రీనివాసరావు మాట్లాడుతూ పలు సంక్షేమ పధకాలు అమలుపై మేయర్, డిప్యూటీ మేయర్ కు అవగాహన కల్పించారు. చీఫ్ సిటీ ప్లానర్ విద్యుల్లత మాట్లాడుతూ పట్టాన ప్రణాళిక విదులు గురుంచి తెలిపారు. ప్రధాన ఇంజినీరు ఎం. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇంజినీరింగు విభాగంలో వివిధ శాఖలు ఉన్నాయని, ఒక్కొక్క శాఖకు కూడా పర్యవేక్షక ఇంజినీరు ఆధ్వర్యంలో జోనల్ స్థాయిలో పనులు జరిపిస్తున్నట్లు వివరించారు.

వేసవి కాలంలో చలివేంద్రాలు ఏర్పాటుకు మేయర్ ప్రశ్నించగా, ప్రధాన ఇంజినీరు బదులిస్తూ ఆయా ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. చీఫ్ మెడికల్ ఆఫీసరు పారిశుధ్య విభాగాల పనితీరుపై అవగాహన కల్పించారు. కోవిడ్ నియంత్రణపై జివిఎంసి తీసుకుంటున్న చర్యలు గూర్చి మేయర్ కు తెలిపారు. అందరు పర్యవేక్షక ఇంజినీర్లు, జోనల్ కమిషనర్ల ఆధ్వర్యంలో జరుగుతున్న

పనుల తీరుతెన్నులపై వివరించారు. డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు వస్తు సామగ్రి ఇవ్వాలని, నీటికొలాయిలపై మోటార్ల ఏర్పాటును నియంత్రించాలని, గోవా బీచ్ తరహాలో నగరంలోని ఆర్.కె. బీచ్, యారాడ బీచ్ వంటి వాటిలో రక్షణ చర్యలు తీసుకోవాలని, జివిఎంసి ప్రధాన కార్యాలయం నందు ఫైర్ సేఫ్టీ గూర్చి దృష్టిసారించాలని, మేఘాద్రిగెడ్డ పూడికలను, చెట్లను తొలగించడం వంటివి ఆయన సమావేశంలో సూచించారు. చివరగా కమిషనర్ మాట్లాడుతూ త్వరలో ఏర్పాటు చేస్తున్న కౌన్సిల్ సమావేశాలకు ముందుగానే ఇటువంటి అవగాహన సదస్సు నూతనంగా ఎన్నికైన అందరు వార్డు సభ్యులకు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కమిషనర్లు, ప్రధాన ఇంజినీరు, ఛీఫ్ సిటీ ప్లానర్, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్, పి.డి.(యు.సి.డి), ఎ.డి.(హార్టికల్చర్), జె.డి.(అమృత్), చీఫ్ మెడికల్ అఫీసర్ అఫ్ హెల్త్, సిటీ ప్లానర్, సెక్రటరీ, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసరు(స్పందన), డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసరు., పి.ఓ.(బాల్యం), పర్యవేక్షక ఇంజినీర్లు, బయాలజిస్ట్, అందరు జోనల్ కమిషనర్లు, ఎ.ఎం.ఓ.హెచ్.లు తదితరులు పాల్గొన్నారు.

## కె కె రాజు ని సత్కరించిన
# 55 వార్డు వై సి పి నాయకులు



సీతమ్మధార : మహా విశాఖ నగర పాలక సంస్థ జివిఎంసి ఎన్నికల్లో ఉత్తరనియోజకవర్గం నియోజకవర్గం పరిధిలో 15 సీట్లు కైవసం చేసుకున్న శుభ సందర్భంగా 55 వ వార్డు నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు కి శాలువాతో సత్కరించి గజామళాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో 46వార్డు కార్పొరేటర్ కటుమురి సతీష్,55 వార్డ్ క్రాంతి యువజన ప్రగతి మండలి టీం ధనాల అప్పారావు. ఎన్.శంకర్. వై జగదీశ్వర రావు. నీలా పు గోవిందా. లక్ష్మి . చిన్నారావు. మోహన్. డాక్టర్ కిషోర్. సినీ డైరెక్టర్ .రాజ్ కిరణ్ నాయకులు.తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం అమలు పై
## ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి, సమాచార కమిషన్ కు నివేదికలు పంపించాలి



విశాఖపట్నం : సమాచార హక్కు చట్టం అమలు పై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి, సమాచార కమిషన్ కు నివేదికలు పంపించాలని రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. ప్రవీణ్ కుమార్ తెలిపారు. మంగళవారం నాడు స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో సూపరింటెండెంట్ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎటువంటి జాప్యం లేకుండా సమాచార హక్కు చట్టం అమలు పై నివేదికలను సంబంధిత అధికారులకు పంపించాలని అన్నారు. 2021 జనగణన పై జిల్లా లో సన్నద్ధత, జీవిఎంసీ, గ్రామీణ ప్రాంతాల్లో, ఏజెన్సీ పరిధిలో జరుగుతున్న సన్నాహక పనుల పై సమీక్షించారు. జనగణన నిమిత్తం నిధుల అవసరం, వాటి వినియోగంపై కార్యాచరణ ప్రణాళిక రూపొందిం చాలని సంబంధిత విభాగాధికారులను ఆదేశించారు.

# శిక్షణ తరగతులకు హాజరవుతున్న జివిఎంసి బృందం



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు నూతనంగా ఎన్నుకోబడిన మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ మరియు జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన అమరావతిలో జరిగే రెండు రోజుల శిక్షణా తరగతులకు హాజరు అయ్యే నిమిత్తం మంగళవారం బయలుదేరి వెళ్లారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో ఇటీవల ఎన్నిక కాబడిన మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు మరియు కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ మరియు కమిషనర్లతో రెండు రోజుల శిక్షణా కార్యక్రమం తేది.31.03.2021 మరియు 01.04.2021న రాజధానిలో చేపడుతున్న విషయం విదితమే.

## ఉపాధి కల్పనతో వలసల నియంత్రణ
### రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్

విశాఖపట్నం : గ్రామ స్థాయిలో ఉపాధి అవకాశాలను మెరుగు పరచడం ద్వారా వలసలను నియంత్రించడం సాధ్యపడుతుందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. మంగళవారం ది సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సోషల్ ఎక్స్‌క్లూజన్ అండ్ ఇంక్లూజివ్ పాలసీ(సిఎస్ఎస్ఇఐపి) నిర్వహించిన ' సీజనల్ మైగ్రెంట్స్ ఇన్ఇండియా- ఇష్యూస్ అండ్ చాలెంజెస్' ఆన్‌లైన్ సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి వలసలు జరుగుతున్నాయన్నారు. పల్లెల నుంచి పట్టణాలలో పరిశ్రమలు, హెూటల్స్ రంగాలలో వీరు ఉపాధిని వెతుక్కుంటూ పెద్దసంఖ్యలో ప్రజలు రావడం జరుగుతోందన్నారు. కోవిడ్ 19 సమయంలో లక్షలాదిమంది వలస కార్మికులు కాలి నడకన తమ స్వస్థలాలకు చేరుకోవడం తటస్థించిందన్నారు. స్థిరమైన ఆదాయాన్ని కోరుకుంటూ పేదలు పట్టణాల బాల పడుతున్నారన్నారు.

కేంద్రం సంచాలకులు ఆచార్య పి.సుబ్బారావు మాట్లాడుతూ సదస్సు ఉద్దేశం, ప్రాధాన్యతలను వివరించారు. వలస కార్మికులు తక్కువ వేతనాలకు పనిచేయడం జరుగుతోందన్నారు.

జర్నలిజం విభాగాధిపతి ఆచార్య డి.వి.ఆర్ మూర్తి మాట్లాడుతూ పల్లెల్లో తగిన ఉపాధి లభించని కారణంగా వలసలు జరుగుతున్నాయన్నారు. ప్రమాదకర పరిశ్రమల్లో వీరు పనిచేయడం జరుగుతోందన్నారు.

# అన్నవరం విచ్చేసిన స్వాత్మానందేంద్ర స్వామీ



అన్నవరం.... విశాఖ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి సోమవారం రాత్రి 1300 మంది భక్తులను తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనమునకు తీసుకొని వెళ్లుచూ మార్గ మధ్యలో అన్నవరం లో ఆగి ఈవో అతిధి గృహము లో బస చేసారు.

అన్నవరం విచ్చేసిన విశాఖ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారికి దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు మరియు దేవస్థానం అధికారులు ఘన స్వాగతం పలికారు.



**గ్రేటర్ విశాఖ మేయర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన కొద్ది రోజులలోనే వార్డ్ పర్యటనలు నిర్వహిస్తున్న గొలగాని హరి వెంకట కుమారి ని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించి, దేవదేవుని సన్నిధి తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని అందజేస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ నంబాల రాజేష్ కుమార్**

# ఒకటవ తేది నుండి నిబందనలు పక్కాగ అమలు చేయాలి



కంచరపాలెం : ప్రభుత్వం జారీ చేసిన కోవిడ్ నిబంధనలు పాటించాలని కోవిడ్ నిబంధనలకు సంబందించి ఒకటవ తేది నుండి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని రవాణా శాఖ ఉప కమీషనర్ జి సి రాజ రత్నం స్పష్టం చేసారు. ఈమేరకు ఉత్తర నియోజక వర్గం పరిధి మాధవధార ఉడా కోలని వద్ద నున్న రవాణాశాఖ కార్యలయంలో బస్ ఓనర్స్, లారి అసోసియేషన్స్, ఆటోయూనియన్స్, స్కూల్ బస్సు ఓనర్స్, మ్యక్సి కాబ్ ఓనర్స్, కాలేజీ యాజమాన్యాలతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా పలు సూచనలు చేస్తూ మాట్లాడారు . ప్రభుత్వంచే జారీ చేయబడిన జి. ఓ. నంబర్ 520 మరియు కోవిడ్ ఉత్తర్వులు 83 ను వాహనదారులు పక్కాగా అనుసరించాలని పెర్కొన్నారు . అదేవిదంగా బస్సులు, ఆటోలు, మ్యాక్షి క్యాబ్ లలో డ్రైవర్లకు మరియు ప్రయాణీకులకు కోవిడ్ నిబంధనల గురించి అవగాహన కల్పిస్తూ వాహనాలను ఎప్పటికప్పుడు హైపో క్లోరైడ్ ద్రావణం తో శుభ్రం చేయాలని సూచించారు . వాహనాలలో ప్రయాణీకులు మాస్క్ ధరించాలని, ప్రతి ఒక్కరూ తరచూ చేతులను సానిటైజ్ చేసుకోవాలని, కోవిడ్ లక్షణాలు కలిగి ఉన్న వారిని వాహనాల్లోకి ప్రయాణికులను అనుమతించరాదని అన్నారు. అలాగే ప్రయాణికులు బౌతిక దూరం పాటించాలని విజ్ఞ్యప్తి చేసారు .ఈ సమావేశం లో ఆర్.టి.ఓ అర్.సి.హెచ్ శ్రీనివాస్, మోటార్ వెహికల్స్ ఇనస్పెక్టర్ లు , కాలేజీ యాజమాన్యాలు, స్కూల్ యాజమాన్యాలు, బస్సు ఓనర్స్, లారి ఓనర్స్ అసోసియేషన్స్ తదితరులు పాల్గున్నారు ...

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com